www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శనివారం 15 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 258 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## నూతనంగా నియమితులైన ఆర్టీఏ (నాన్ ఆఫీసియల్) సభ్యులకు అభినందనలు

- ప్రజల రవాణా పరమైన సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలి
- రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించాలి
- ఆర్టీఏ(నాన్ ఆఫీసియల్) సభ్యుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో..



## అన్ని వర్గాల ప్రజల మద్దతు తోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయింది

మాజీ హోమ్ శాఖ మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ రచించిన "విజయ తెలంగాణ " పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

2 లో..



## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్య జయంతి

- సీఎం రేవంత్

- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నేతలు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14: స్వతంత్ర భారతంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడిగా, పరిపాలనా దక్షుడిగా పేరు పొందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ దామోదరం సంజీవయ్య

2 లో..

## మొబైల్‌తో ఇందిరమ్మ ఇండ్ల స్టేటస్ సులువుగా తెలుసుకోవచ్చు

- ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ ద్వారా ప్రజలకు కావాల్సిన సమాచారం అందుబాటులోకి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు తమ దరఖాస్తు ఏ స్టేజ్ లో ఉంది? ఇంటి

2 లో..

# ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

- కులగణన సర్వేపై బిజెపి, బిఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం
- జనగణను తప్పించుకునేందుకే బిజెపి విమర్శలు
- రాహుల్ గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగణన
- గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిఎం రేవంత్ వ్యాఖ్యలు

- కాంగ్రెస్ బలం..బలగం అంతా యూత్ కాంగ్రెస్సే
- చంద్రబాబు, కెసిఆర్ మూలాలు యూత్ కాంగ్రెస్ నుంచే
- తెలంగానలో అధికారంలోకి రావడంతో యూత్ కృషి
- కష్టపడి పనిచేస్తే పదవులు అవే వస్తాయి
- యూత్ కాంగ్రెస్ నేతల బాధ్యతస్వీకరణలో సిఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి14 ( వెలుతురు ): ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చందరబాబు, కెసిఆర్ లాంటి వారంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ నేతల ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని.. వీరితో పాటు పార్టీలోని అగ్ర నాయకులు అంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని.. అది యూత్ కాంగ్రెస్‌కు ఉన్న పవర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ బలం, బలగమని.. యూత్ కాంగ్రెస్ శక్తి ఏమిటో మాకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు.



2 లో..

# అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

- పదేళ్ల బిఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు
- డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్న కిషన్ రెడ్డి



సంగారెడ్డి,ఫిబ్రవరి14( వెలుతురు ): తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో

2 లో..



- 42% బీసీ రిజర్వేషన్ నుంచి మరో దారి మళ్లింపు ప్రయత్నం - ఇప్పుడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రధానమంత్రి కులంపై చర్చ కోరుతున్నారు!
- మీ పరిశోధన పూర్తిగా విఫలమైంది, మీరు ఒక ముఖ్యమైన విషయం మర్చిపోయారు - 1994లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు ఓబీసీగా జాబితాలో ఉన్నారు.
- ఇప్పుడు, రాహుల్ గాంధీ ఏ కులానికి చెందినవారు? అతని మతం ఏమిటి? అతనికే తెలియదా, లేక మీకా? అతని తాత ఫీరోజ్ జహంగీర్ గాంధీ. హిందూ సంప్రదాయంలో, కులం తండ్రి ద్వారా వస్తుంది.
- ఎవరు చట్టపరంగా మతం మార్చుకున్నారో అనే చర్చ చేయాలని అనుకుంటే, ముఖ్యమంత్రి 10, జనపథ్ నుంచి ప్రారంభించాలి.
- ఎంత ప్రయత్నించినా దృష్టి మళ్లించడం పని చేయదు. బీజేపీ తేల్చిచెప్పింది - ముస్లింలకు రిజర్వేషన్ ఉండదు, అలాంటి ఏ ప్రయత్నమైనా అడ్డుకుంటాం!

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:



# అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

- ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు
- అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు
- అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది
- ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ

వాషింగ్టన్,ఫిబ్రవరి14( వెలుతురు ): అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో

### సుంకాలపై వెనక్కి తగ్గేది లేదు

- మీ చర్యలకు.. మా ప్రతి చర్యలు ఉంటాయి
- మీరు తగ్గిస్తే..ఆ మేరకు మేమూ తగ్గుతాం
- ప్రధాని మోడీతో భేటీలో తేల్చేసిన ట్రంప్



భారత్–అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం

8 లో..



- ప్రధాని మోదీ పై రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్
- రేవంత్ ఖబర్దార్ ప్రధాని పై తప్పుడు వ్యాక్యాలు చేస్తే చరిత్ర హినుడిగా మిగిలిపోతావు
- రేవంత్ పదవిని కాపాడుకొనేందుకు మోదీ పై నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారు
- బిసి ప్రధానిగా ఉండటం ఓర్వలేకే గతంలో రాహుల్ గాంధీ మోడీ పై కామెంట్స్ చేశారు
- రాహుల్ బాటలోనే రేవంత్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు
- రేవంత్ ఇలాగే మాట్లాడితే నీకు తగిన బుద్ధి చెప్తాం

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:

# అన్నమయ్య జిల్లాలో విషాదం

- మృగాడి ఘాతుకం..యువతిపై యాసిడ్ దాడి
- తీవ్ర గాయాలైన యువతి ఆస్పత్రికి తరలింపు



2 లో..

# రైతులకు కేంద్రం శుభవార్త

- 19వ విడత కిసాన్ నిధుల విడుదల
- 24వ తేదీన రైతుల ఖాతాల్లోకి జమ



2 లో..

# స్వచ్ఛాంధ్ర మిషన్ లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

- పని ప్రాంతాల్లో పరిశుభ్రతను ఒక బాధ్యతగా తీసుకోవాలి
- స్వచ్ఛాంధ్ర అనేది మనందరి కార్యక్రమం
- పిసిబి గాలి నాణ్యతను పరిశీలించాలి...
- నెట్ జీరో కార్యక్రమాలు అమలు చేయాలి
- 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు
- .. మొదటి స్థానంలో ఎన్టీఆర్.... చివరి స్థానంలో అల్లూరి జిల్లా
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

అమరావతి,ఫిబ్రవరి14( వెలుతురు ): స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సిఎం చంద్రబాబు నాయుడు



అన్నారు. లక్ష్యాలు పెట్టుకోవడమే కాదని... వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పరిశుభ్రత పెంచేందుకు... అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు అమలు చేస్తున్న కార్యచరణపై సీఎం సమీక్ష చేశారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రతి నెల ఒక థీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర

8 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## అన్ని వర్గాల ప్రజల మద్దతు తోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయింది



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14:**
వేలాది మంది యువకులు, విద్యార్థుల త్యాగాలు, సబ్బండ వర్గాల మద్దతుతోనే తెలంగాణ ఉద్యమం విజయవంతమైందని, అలాంటి ఉద్యమ చరిత్రను ఏ కొందరు వ్యక్తులో తమకు అనుకూలంగా మలచుకోవాలని ప్రయత్నించినప్పుడు, నిజంగా త్యాగాలు చేసిన సిసలైన ఉద్యమకారులకు సంబంధించిన చారిత్రక వాస్తవాలను లిఖించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సుదీర్ఘమైన తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రజల కోణాన్ని ఆవిష్కరించిన పుస్తకం 'విజయ తెలంగాణ' (Vijaya Telangana Book) అని, ఇలాంటి రచనలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందని అన్నారు. మలి దశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన తెలంగాణ యోధుడు, మాజీ మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ' పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ,మంత్రి పొన్నం ప్రభాకర్ ,రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ,ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు తో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ పలు అంశాలను ప్రస్తావించారు."వ్యక్తిగతంగా నేను చాలా అభిమానించే నాయకుల్లో దేవేందర్ గౌడ్ అగ్రస్థానంలో ఉంటారు. విజయ తెలంగాణ వారి స్వీయ చరిత్ర కాదు. తెలంగాణ ఉద్యమ చరిత్రను ప్రజల కోణంలో పొందుపర్చిన పుస్తకం ఇది. ఉద్యమ చరిత్రను కొంత మంది తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేశారు. అందుకే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, యువకుల త్యాగాలను చరిత్రగా లిఖించాలని మరోసారి కోరుతున్నాను.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దేవేందర్ గౌడ్ ఆ నాడు తీసుకున్న నిర్ణయాలు, చేసిన పోరాటాలు సాహసోపేతమైనవి. గోదావరి జలాల తరలింపు కోసం దేవేందర్ గౌడ్ ఆ నాడు చేసిన పాదయాత్ర ఫలితంగానే 'ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు'కు ఆమోదం లభించింది.తెలంగాణ అంటే టీజీ అని రాయించింది దేవేందర్ గౌడ్ . ఉద్యమంలో యువకులు బండ్ల పైన రాసి, గుండెలపైనా టీజీ అని రాసుకున్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రజా ప్రభుత్వం రాగానే టీఎస్ ను టీజీ గా మార్చాం.రాష్ట్రం ఏర్పడిన పదేండ్ల తర్వాత జయ జయహే తెలంగాణ పాటను అధికారిక గీతంగా గుర్తించడంతో పాటు, తెలంగాణ ఉద్యమంలో సర్వస్వం త్యాగం చేసిన 9 మంది ఉద్యమకారులకు ఇంటి స్థలం, ఆర్థిక సహాయం ప్రకటన వంటి నిర్ణయాలు ప్రజలు కోరుకున్న విధానానే తీసుకున్నాం. తూళ్ల దేవేందర్ గౌడ్ లాంటి విలువలతో కూడిన నాయకుల సంఖ్య తెలంగాణ రాజకీయాల్లో పెరగాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## మొబైల్‌తో ఇందిరమ్మ ఇండ్ల స్టేటస్ సులువుగా తెలుసుకోవచ్చు

కోసం సర్వే నిర్వహించారా లేదా? ఇల్లు మంజూరైందా ? లేదా? మంజూరైన ఇల్లు ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలో ఉందా? ఏ కారణం చేత ఇల్లు మంజూరు కాలేదు? వంటి వివరాలను తెలుసుకునేలా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దరఖాస్తుదారులు తమ పనిని మానుకొని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా చేతిలో మొబైల్ ఫోన్ ఉంటే చాలు. తన ఉన్న చోటు నుంచే దరఖాస్తు స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ఆధార్ నెంబర్ / మొబైల్ నెంబర్ / రేషన్ కార్డు నెంబరుతో అన్నివివరాలు తెలుసుకోవచ్చు. https://indirammaindlu.telangana.gov.in/ అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి గ్రీవెన్స్ స్టేటస్‌లోని సెర్చ్‌లోకి వెళ్లి తమ దరఖాస్తుకు సంబంధించిన అన్ని వివరాలను తెలుసుకోవచ్చు. దరఖాస్తుదారులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ వెబ్‌సైట్ ద్వారానే తెలియజేసే అవకాశం కూడా ఉందని అధికారులు పేర్కొన్నారు,

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్య జయంతి

జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్ర వారం నాడు మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,కార్పొరేషన్ చైర్మన్లు పటేల్ రమేష్ రెడ్డి ,మానాల మోహన్ రెడ్డి , ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి ,కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేశ్ ,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ , ఇతర నేతలు సంజీవయ్య కు ఈ సందర్భంగా నివాళులు అర్పించినవారిలో ఉన్నారు. కాగా 1960-62 సంవత్సరాల్లో ఆనాటి రాష్ట్రంలో ముఖ్య మంత్రి గా పనిచేసిన సంజీవయ్య , ఆయన స్వస్థలం కర్నూల్ జిల్లా పెద్దపాడు గ్రామానికి చెందిన వారు, ఆయన ముఖ్య మంత్రి గా పని చేస్తున్న సమయంలోనే అవినీతి అధికారుల భరతం పట్టేందుకు ఏసీబీ ని ఏర్పాటు చేశారు.అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు, వృద్ధుల కోసం పెన్షన్లకార్యంలుతీసుకొచ్చారన్నారు,అలాగే ఉమ్మడి రాష్ట్రంలో దామోదర్ సంజీవయ్య 6 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసిన ఘనత ఆయనది.

## రైతులకు కేంద్రం శుభవార్త

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14( వెలుతురు ):**
రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మోదీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపింది. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోదీ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం భాగల్పూర్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొని మోదీ ప్రసంగిస్తారు. పీఎం కిసాన్ నిధుల కోసం ఎదురు చూస్తోన్న రైతులకు ఇది ఒక శుభవార్త అని చెప్పారు. కాగా, దేశంలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం చేయడం కోసం 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.2 వేల చొప్పున మొత్తం మూడు విడతల్లో ఏడాదికి రూ.6 ఆర్థిక సహాయం అందజేస్తోంది. ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో రైతులకు ఖాతాల్లో కేంద్రం నిధులు జమ చేస్తోంది. ఇందులో భాగంగానే.. 2024, అక్టోబర్ 5న 18వ విడత పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 24న 19 విడత నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది.

## కులగణన పేరుతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు

- కెసిఆర్‌ను బహిష్కరించాలన్న వ్యాఖ్యలు దుర్మార్గం
- రేవంత్ నిష్క్రమణకు సమయం దగ్గర పడిందన్న హరీష్

**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు ):**
కులగణన పేరుతో కాంగ్రెస్ నేతలు కుటిల రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కులగణన సర్వేలో పాల్గొనని వారిని సమాజం నుంచి బహిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు తిప్పి కొట్టారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా విమర్శలు సంధించారు. 'కేసీఆర్‌కు సమాజంలో జీవించే హక్కు లేదని రేవంత్ అంటున్నారు. తెలంగాణను ఆవిష్కరించిన కేసీఆర్‌ను బహిష్కరిస్తారా? సమాజంలో జీవించే హక్కు ఎవరికి లేదో ప్రజలను అడుగుదామా? కొడంగల్ లేదా కొండారెడ్డిపల్లిలో అడుగుదామా? రాహుల్ గాంధీ మీద కోపాన్ని కేసీఆర్ మీద చూపిస్తే ఎట్లా? తెలంగాణను గతిని మార్చిన కేసీఆర్ స్థానం ప్రజల గుండెల్లో పదిలం. రేవంత్ ఇలాగే మాట్లాడితే సమాజంలో ఉండటానికి అర్హుడు కాదు. మా బహిష్కరణ కాదు.. రేవంత్ నిష్క్రమణకు సమయం వస్తోంది. బహిష్కరించాల్సి వస్తే ప్రజలను మోసం చేసిన సీఎంను చేయాలి. ముఖ్యమంత్రిగా ఎవ్వరూ గుర్తించడం లేదని ఉనికి చాటుకోవడానికి కేసీఆర్‌పై ప్రేలాపనలా? కేసీఆర్‌ను ఉడికే ఒక్క రోజు 'హెడ్ లైన్స్'లో ఉంటావేమో.. కానీ తెలంగాణ చరిత్ర గతిని మార్చిన కేసీఆర్ స్థానమే ప్రజల హృదయాల్లో పదిలం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# నూతనంగా నియమితులైన ఆర్టీఏ (నాన్ ఆఫీసియల్) సభ్యులకు అభినందనలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14:**
నూతనంగా నియమితులైన ఆర్టీఏ(నాన్ ఆఫీసియల్) సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్ర వారం నాడు జరిగిన సమావేశంలో అభినందనలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సమాచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 24 మందికి ఆర్టీఏ సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా మీ వద్దకే నియామక పత్రాలు వచ్చాయని ఆర్టీఏ సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తగా నియామకైమైన ఆర్టీఏ సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు. రవాణా శాఖ విధులు మోటారు వాహనాల చట్టం రిజిస్ట్రేషన్ ,పన్ను వసూలు , లైసెన్స్ ,ఫిట్నెస్ , తనిఖీలు ,రోడ్ సేఫ్టీ ,పొల్యూషన్ కంట్రోల్ , మీ సేవా యాప్ (టి యాప్ ) ,ఆర్టీఏ ఎం వాలెట్ , నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ,వెహికిల్ స్క్రాప్ పాలసీ ,టీఎస్ నుండి టీజీ గా మార్పు ,ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ , వాహనాల ట్రాకింగ్ పరికరాలు , ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ , తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి రవాణా శాఖకు లోగో ఏర్పాటు ,రోడ్డు భద్రత రవాణా శాఖ మొదటి ప్రాధానత్య తదితర అంశాలను ఆర్టీఏ నాన్ అఫిసియో సభ్యులకు వివరించారు. గతంలో రోడ్ సేఫ్టీ వీక్ ఉండేదని దానిని నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవాలులో భాగంగా నెల రోజుల పాటు ప్రతి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ మీద మీ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ,రవాణా శాఖ అధికారి సభ్య కార్యదర్శి గా ఆర్టీఏ మెంబెర్స్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు నిత్యం ప్రజలతో మమేకమవుతూ రోడ్డు భద్రత లో భాగంగా ప్రయాణికుల ప్రయోజనం చేకూర్చడానికి ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు భద్రత చొరవలు ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడం కోసం పని చేయాలి. పర్యావరణ అనుకూల రవాణా ప్రోత్సహించడం సుస్థిర రవాణా పద్ధతులు పర్యావరణ సమస్యల పై తమ అభిప్రాయాలు తెలియజేస్తారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాపకం ఉంచుకునేలా పని చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు కట్టాల్సి ఉందని ,8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్ ,స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు. వారానికి రెండు స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట హాస్పిటల్ కి తీసుకెళ్లిన వారికి ఇచ్చే 5 వేల పారితోషికం వారికి అందేవిధంగా చొరవ తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకోవాలి సంస్థ కు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జెటిసి లు శివ లింగయ్య , చంద్రశేఖర్ గౌడ్ , ఆర్టీఏ మెంబెర్స్ పాల్గొన్నారు.

# అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజుల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ల్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతాం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు, ఓఒఅ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నిన్నటితో ముగిసింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరుగనన్నది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మిట్టపలి వెంకటేష్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టపడి పని చేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని.. అనిల్ యాదవ్, బల్మూరి వెంకటే ఇందుకు నిదర్శమని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వీరిద్దరికి పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. కొందరు పదవులు రావడం లేదని నిరాశ చెందుతున్నారు.. టైమ్ వచ్చినప్పుడు అవకాశాలు వస్తాయి.. ఎవరూ పోరాటం ఆపొద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.. భూమి లేని వ్యవసాయ కూలీలకు రైతు ఆత్మీయ భరోసా కింద ర.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవం కోసం ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూమ్ పేరుతో కేసీఆర్ ఊరించి మోసం చేశారని.. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ దేనని అన్నారు. మాకు పాలనే సరిపోతుందని.. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మీరే తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు పదవి ఇస్తామన్నారు. డబ్బులతోనే గెలిచే అవకాశం ఉంటే.. కేసీఆర్ 100 సీట్లు గెలిచే వారని.. సొమ్ముతోనే ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమ వీడండని సూచించారు. ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడండని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పోరాడిన అందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇస్తామన్నారు. '37 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించాం. ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇస్తున్నాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ఎక్కువగా పాల్గొనాలి. పార్టీలో కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుంది. పైసలు ఉంటే ఎన్నికల్లో గెలవరు.. ప్రజాబలం ఉంటేనే గెలుస్తారు. పార్టీ కోసం కష్టపడకుండా కేవలం నాయకుల చుట్టూ తిరిగితే మాత్రం పదవులు ఉండవు. కేవలం డబ్బులతోనే రాజకీయాల్లో విజయం సాధిస్తామని అనుకోవద్దు. గల్లీ నుంచి పోరాడితేనే దిల్లీ వరకు ఎదిగే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు.

### గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిఎం రేవంత్ వ్యాఖ్యలు

ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

## అన్నమయ్య జిల్లాలో విషాదం

**మదనపల్లె,ఫిబ్రవరి14( వెలుతురు ):**
అన్నమయ్య జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ప్రేమికుల దినోత్సవాన ఓ యువతి యాసిడ్ దాడికి గురైంది. ప్రేమపేరుతో వేధించిన యువకుడే మృగంలా వ్యవహరించాడు. గుర్రంకొండ మండలం ప్యారంపల్లెలో యువతిపై యాసిడ్ దాడి జరిగింది. ఓ యువకుడు యువతి తలపై కత్తితో గాయపరిచి ముఖంపై యాసిడ్ పోశాడు. గాయాలపాలైన బాధితురాలిని మదనపల్లె ప్రభుత్వాసు పత్రికి తరలించారు. ప్యారంపల్లెకు చెందిన యువతి డిగ్రీ వరకు చదువుకుని మదనపల్లెలోని ఓ బ్యూటీ పార్లర్‌లో పనిచేస్తోంది. పట్టణంలోని అమ్మచెరువుమెట్టకు చెందిన గణేశ్ అనే యువకుడు ఆమెను ప్రేమ పేరుతో తరచూ వేధింపులకు గురిచేసేవాడు. యువతికి ఈనెల 7న బంధువుల అబ్బాయితో నిశ్చితార్థం జరిగింది. ఏప్రిల్ 29న ఆమె



పెళ్లి జరగనున్నట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న గణేశ్.. శుక్రవారం ఉదయం 6 గంటలకు గ్రామానికి చేరుకున్నాడు. యువతి తల్లిదండ్రులు పొలానికి వెళ్లిన సమయంలో ఆమె వద్దకు వెళ్లి ముఖంపై యాసిడ్ పోసి కత్తితో దాడి చేశాడు. యువతి కేకలు వేయడంతో చుట్టు పక్కలవాళ్లు వచ్చారు. అప్పటికే నిందితుడు పరారయ్యాడు. కుటుంబ సభ్యులు యువతిని 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. యాసిడ్ దాడి వల్ల బాధితురాలి ముఖంపై గాయాలయ్యాయి. నిందితుడు కూడా యాసిడ్ తాగినట్లు.. వేరే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. గుర్రంకొండ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. యాసిడ్ దాడి ఘటనపై రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీతో మాట్లాడిన మంత్రి.. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబసభ్యులతోనూ మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైతే బెంగళూరుకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు. నిందితుడిని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించరాదని పోలీసులను ఆదేశించారు. యవతిపై యాసిడ్ దాడి తనను తీవ్ర ఆందోళనకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతికి మెరుగైన వైద్య సాయం అందించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

# పార్టీ నుంచి పొమ్మంటే పోతా

- బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు
- ఎంఐఎం పార్టీ తో కలిసి ఉండే వ్యక్తి కి అధ్యక్షా పదవి ఇచ్చారు

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14:** బీజేపీ పార్టీలో వేధింపులు తట్టుకోలేకపోతున్నాను అంటూ గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు ,పార్టీకి నువ్వు అవసరం లేదు వెళ్ళిపో అంటే ఇప్పుడే పార్టీకి రాజీనామా చేస్తా అని ఎమ్మెల్యే రాజా సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు,బీజేపీనీ వదిలి వెళ్ళడానికి నేను సిద్ధంగా ఉన్నాను అంటూ ఆయన అన్నారు,పార్టీలో కొంతమంది చేస్తున్నట్లు నాకు బ్రోకరిజం చేయడం రాదు అని తీవ్రమైన విమర్శలు చేశారు,గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడి పదవిని బీసీ లేదా ఎస్సీ వ్యక్తికి ఇవ్వమని తాను సూచిస్తే, నా సూచనలు పట్టించుకోకుండా ఎంఐఎం పార్టీతో తిరిగే వ్యక్తికి అవకాశం ఇచ్చారని ఆయన వ్యాఖ్యానించారు,ఎందుకు ఇలా చేశారు అని ఒక కీలక నేతకు ఫోన్ చేసి అడిగితే నిర్లక్ష్యమైన సమాధానం ఇచ్చారని రాజా సింగ్ ఆరోపించారు,ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీతో యుద్ధం చేస్తున్నాను, ఇప్పుడు నేను పార్టీ లోనూ యుద్ధం చేస్తున్నానని అన్నారు,వెంటనే గోల్కొండ జిల్లా అధ్యక్షుడి పదవిని నేను సూచించిన వ్యక్తికి ఇవ్వకపోతే పార్టీకి రాజీనామా చేస్తానని రాజాసింగ్ హెచ్చరించారు.

# గ్రామీణ ప్రాంతాల్లో యువత కు విమానయాన రంగంలో ఉపాధి అవకాశాలు

: మంత్రి పొన్నం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14:** విమానయాన రంగంలో గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రీజినల్ హెడ్ పి. జగదీశ్వర్‌తో పాటు ఇండిగో ఎయిర్‌లైన్స్‌కి చెందిన తన హెచ్‌ఆర్ బృందంతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. యువతకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి విమానయాన రంగంలో అవకాశాలపై చర్చించారు. యువతకు ఉద్యోగ అవకాశాలపై ఇండిగో ఎయిర్‌లైన్స్ సానుకూల స్పందనను వ్యక్తం చేసింది. వారు హుస్నాబాద్ నియోజకవర్గంలో త్వరలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించడానికి ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్థానిక యువతకు విమానయాన పరిశ్రమలో కెరీర్ అవకాశాలను అన్వేషించే అవకాశాన్ని అందిస్తామన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి దివంగత సంజీవయ్య కు నివాళులు అర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, వి.హెచ్



**వెలుతురు, హైదరాబాద్, ఫిబ్రవరి 14:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ట్రస్ట్ చైర్మన్ విహనుమంతరావు ఆధ్వర్యంలోసంజీవయ్య పార్క్ లో దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించిన అసెంబ్లీ స్పీకర గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు తదితరులు, ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ సంజీవయ్య ముఖ్యమంత్రిగా ,ఎఐసిసి అధ్యక్షునిగా చిన్నవయసులోనే మహోన్నత పదవులను అలంకరించారన్నారు, మాజీ ఎంపీ హనుమంతరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఏఐసీసీ అధ్యక్షునిగా పనిచేసిన సంజీవయ్య కు సొంత ఇల్లు కూడా లేదని ఇలాంటి నాయకులు చరిత్రలో నిలిచి పోతారని అన్నారు, ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్ ,బొల్లు కిషన్ ,లక్పతి యాదగిరి గౌడ్ ,అఫ్సర్ యూసుఫ్ ,జాయి శంభుల శ్రీకాంత్ గౌడ్ ,గరిగంటి రమేష్ ,దిండి రాంబాబు ,పులి జగన్ ,ఎస్సీ సెల్ చైర్మన్ రమేష్ బాబు ,శంభుల శ్రీకాంత్ గౌడ్ ,రామ్మోహన్ ,శ్యామ్ రావు ,కుంకుమ రాజేశ్వరరావు , గడ్డం శ్రీధర్ ,కోటం అనిల్ ,రావుల సుధాకర్ ,లక్ష్మణ్ ,వీరన్న నాయక్ , శ్రీకాంత్ ,శ్రీనివాస్ రెడ్డి ,అలీమ్ మణికాంత్ గౌడ్ ,శేఖర్ సోను , మహిళా కాంగ్రెస్ నాయకులు విజితా రెడ్డి ,శాంతమ్మతదితరులుపాల్గొన్నారు.


మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ ఆమోదించిన నోటు మేరకు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) & వెల్‌నెస్ సెంటర్, కూకట్పల్లిలో క్రింద పేర్కొన్న డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.

**ఖాళీల వివరాలు:**

మినీ హబ్ (NHM) డేటా ఎంట్రీ ఆపరేటర్ - 02 పోస్టులు
వెల్‌నెస్ సెంటర్, కూకట్పల్లి డేటా ఎంట్రీ ఆపరేటర్ 01 పోస్టు

**దరఖాస్తు విధానం:**

దరఖాస్తు ఫారం 17.02.2025 సాయంత్రం 5:00 గంటల వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికారిక వెబ్‌సైట్ (https://medchal-malkajgiri.telangana.gov.in/) నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
భర్తీ చేసిన దరఖాస్తును సంబంధిత ధృవపత్రాల జిరాక్స్ కాపీలను మరియు రూ.500/- డీడీ (జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పేరిట) జతచేసి DM&HO కార్యాలయం, F1, IDOC, అంతాయిపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చిరునామాకు సమర్పించాలి.



**డా. సి. ఉమా గౌరి,**
MBBS, ఎండీ
**జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి,**
**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా**


# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలి: సీఎం

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14:** రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు సంబంధించి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు విద్యా శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. విద్యా శాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ స్కూళ్లకు అవసరమైన స్థలాల సేకరణ, ఇతర పనుల పురోగతిని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గాల్లో ఎక్కడైతే స్థలాల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన చోట అనుమతులు, ఇతర పనులను వేగంగా చేయాలని ఆదేశించారు. ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్



ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో ముందుగా పరిశీలించాలని సూచించారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి త్వరగా స్థలాలను గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని, దీనిపై వారం రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలి. రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో వంద శాతం పనులు పూర్తికావాలి. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ విశ్వవిద్యాలయంలో భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా పూర్తి స్థాయి ప్రమాణాలతో సరైన మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం సలహాదారు వేము నరేందర్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# పర్యావరణ పరిరక్షణ సంస్థ ను తనిఖీ చేసిన మంత్రి సురేఖ





(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14:** గచ్చిబౌలిలోని తెలంగాణ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ మరియు శిక్షణ సంస్థ(EPTRI)ని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్ర వారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలో గుర్తింపు తెచ్చుకునే సంస్థ సమస్యల నిలయంగా మారడంపై సురేఖ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సంస్థని గాడిలో పెట్టాలని. తగిన అవసరాలు ఏంటో సమగ్రంగా తమకు నివేదిక అందజేయాలని ఈపీటీఆర్ఐ(EPTRI) సంస్థ డైరెక్టర్ జనరల్ అహమద్ నదీంకి ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగస్తుల సమస్యలను అడిగి తెలుసుకొని తక్షణ పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థకి గవర్నమెంట్ సంస్థల ద్వారా ప్రైవేట్ కి ఇచ్చే పనులని ఈపీటీఆర్ఐ(EPTRI) కి నామినేషన్ పద్ధతిలో ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంస్థని ఆధునీకరించేందుకు ప్రభుత్వం నుండి కావాల్సిన నిధుల కోసం తగిన ప్రతిపాదనలను పంపించాల్సిందిగా మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గ్రీన్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా నిరుద్యోగ యువతకి అందిస్తున్న శిక్షణ పొందుతున్న వాళ్లకి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈపీటీఆర్ఐ (EPTRI) ఏర్పడినప్పటి నుండి గత ముప్పయి సంవత్సరాల నుండి ఆ ఒక్కరు తం సంస్థని పట్టించుకునే వారు లేకుండే, ముఖ్యమంత్రి గారి ప్రజా పాలనలో ఒక మంత్రి గారు తమ సంస్థని తనిఖీ చేసి సమస్యలని అడిగి తెల్చుకొని తగిన పరిస్కారాలు చూపడాన్నిఉద్యోగులు హర్షిస్తూ మంత్రిగారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సురేఖతో పాటు అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం, పీసీసీఎఫ్ ఆర్ ఎం డోబ్రియల్, ఈపీటీఆర్ఐ (EPTRI) సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ స్వరాజ్, డాక్టర్ జీ రమేష్, సంస్థ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానాలను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి






**వెలుతురు, మేడ్చల్ మల్కాజ్ గిరి, ఫిబ్రవరి 14:** పలు పత్రికల్లో ప్రచురితమైన వార్తల నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిడాక్టర్ ఉమా గౌరీ పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించి పరిశీలించారు, జిల్లా లోని బస్తీ దవాఖానా, ఓల్డ్ విలేజ్, దమ్మాయిగూడ,బస్తీ దవాఖానా, రాజీవ్ గ్రుహకల్ప, దమ్మాయిగూడ సబ్ సెంటర్, కీసర ఏ ప్రైమరీ స్కూల్, కీసర,ఆరోగ్య & వెల్నెస్ సెంటర్, పల్లె దవాఖానా, కీసర లను సందర్శన సందర్భంగా డాక్టర్ సీ. ఉమా గౌరి ఆయా ఆరోగ్య కేంద్రాల పనితీరును సమీక్షించారు, హాజరు రికార్డులు, అవుట్‌పేషెంట్ (ఓపీ) మరియు ఫార్మసీ రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే, రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి అందిస్తున్న సేవల గురించి, మందుల లభ్యత గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. దీనితో మందుల సరఫరా తగినంతగా ఉందని నిర్ధారించబడింది. రోగులు కూడా మంచి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. అలాగే, రోగులతో సంభాషణ, సదుపాయాల భౌతిక పరిశీలన అనంతరం, ఆయా కేంద్రాల్లో ఎలాంటి లోపాలు లేవని స్పష్టంగా నిర్ధారించారు. తదనంతరం, డాక్టర్ సీ. ఉమా గౌరి, కీసరలో నిర్మాణంలో ఉన్న ఆరోగ్య & వెల్నెస్ సెంటర్ (పల్లె దవాఖానా) స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా, కాంట్రాక్టర్ మరియు ఆర్అండ్‌బీ (రహదారి & భవన విభాగం) సిబ్బందితో చర్చించారు. నిర్మాణ పనుల్లో పెండింగ్‌లో ఉన్న ఎలక్ట్రికల్ వర్క్స్, అలాగే బోరువెల్ అవసరాన్ని వారు తెలియజేశారు. పరిశీలన సందర్భంగా, పల్లె దవాఖానా కోసం కేటాయించిన భూభాగంలో ఆక్రమణ జరిగినట్లు గుర్తించబడింది. ఈ నేపథ్యంలో, డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, కీసర డివిజన్ మరియు పీహెచ్సీ కీసర వైద్య అధికారికి, ఈ అంశంపై సవివర నివేదిక ఇవ్వాలని సూచించారు.

# వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా

- రైతులు రుణాలు చెల్లించకుంటే తలుపులు ఎత్తుకెల్తారా
- నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు ):** తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోదకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారాబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు. రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండ వద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. అయినా రైతులకు బ్యాంకులు ఇచ్చిన లోన్ ఎంత.. అందులో వారు ఎగ్గొట్టింది ఎంత శాతమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత వాళ్లు ఎగ్గొట్టింది ఎంత ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకర్లు మరింత సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు అందించాల్సిన అవసరాన్ని బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లారు. పశుపోషణ, మత్స్యపరిశ్రమ, కృషి ఆధారిత పరిశ్రమలు వంటి రంగాల్లో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, పోషకాహార భద్రతను మెరుగుపరచడం కోసం చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, నాబార్డ్ ప్రతినిధులు, బ్యాంకింగ్ రంగ ప్రముఖులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## జనాభాకు తగ్గట్లుగా వస్తూత్పత్తి ఏదీ ?!

ద్రవ్యోల్బణం అరికట్టడానికి...దిగుమతులపై సుంకాలు తగ్గేలా చేయడానికి ముందుగా మన విదేశాంగ విధానం సమీక్షించుకోవాలి. దేశంలో వస్తూత్పత్తి పెరిగేలా చేఉకోవడంలో మనం చైనా నుంచి నేర్చుకోవాలి.


వియత్నాం,క్యూబా, కొరియా లాంటి దేశాలు కూడా ప్రపంచంతో పోటీపడగలిగేలా వస్తూత్పత్తిలో ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికీ మనం ఎలక్ట్రానిక్ గూడ్స్ విషయంలో ప్రపంచ దేశాలపైనే ఆధారపడి ఉన్నాం. గూగుల్ సిఇవో, మైక్రోసాఫ్ట్ సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు. దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది.అదే క్రమంలో మన రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతన మవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది. గతేడాది నవంబర్6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్తూ వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ.84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై 25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెలకొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరెన్సీలు పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్స్ వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ.68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో మున్ముందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దేశీయంగా మానవవనులను ఉపయోగించుకోవాలి. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరుద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.

# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా రాజకీయాలు

- బిసి నినాదంతో అడుగులేస్తున్న పార్టీలు
- కులగణన సర్వే ద్వారా లబ్ది పొందాలన్న ఎత్తుగడలు




**నిజామాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు ):**
స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ అందరిదీ బిసిల దారిగా మారింది. బిసిలపై గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రేమను ఒలకబోస్తున్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బిసి బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో అన్ని పార్టీలది బిసి దారి కావడం గుర్తించాలి. దీంతో రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అన్ని పార్టీలు ప్రధానంగా బీసీ, వర్గీకరణ అంశాలపై దృష్టి పెడుతున్నాయి. రాష్ట్రమంతా కులగణన చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పులతడకగా మారిందని బిజెపి, బిఆర్‌ఎస్‌లు విమర్శిస్తున్నాయి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ఆయన మొత్తం బిసి గళాన్ని ఎత్తుకున్నారు. బీసీ నేతలు ఆర్. కృష్ణయ్య.. ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తీన్మార్ మల్లన్న కూడా బీసీ జపం చేస్తున్నారు. బీసీ ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా ఎత్తుగడలు వేస్తున్నారు. బీసీల విషయంలో వీరిని ఆయా పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు నడిపిస్తున్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తున్నది. ఎమ్మెల్సీ కవిత బిసి నినాదంతో రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఎలుగెత్తుతున్నారు. అందుకే స్థానిక ఎన్నికల్లో 'బీసీ' అంశమే ప్రధాన ఎజెండాగా ముందుకెళ్లేందుకు పార్టీలన్నీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. బీసీల అంశాన్ని కాంగ్రెస్ తనకు అనుకూలంగా మలుచుకుంటే .. బీఆర్ఎస్ మాత్రం అదే అస్త్రాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రయోగి స్తున్నది. కుల గణన పక్రియ కాంగ్రెస్‌కు ప్రతికూలంగా చేసేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నది. కులగణన అంశంపై బీజేపీ పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నది. పార్టీ బలోపేతంతోపాటు రాష్ట్రంలో తమ పార్టీ పాగా వేసేలా వ్యూహాత్మక ఎత్తుగడ వేస్తున్నది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తానని ఇప్పటికే ప్రకటించగా.. ఇక రాష్ట్ర అధ్యక్ష పదవిని సైతం బీసీకే ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. గతంలో బీజేపీ స్టేట్ చీఫ్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్ను÷– నియమించిన విషయాన్ని గుర్తు చేస్తున్నది. త్వరలో ప్రకటించబోయే స్టేట్ చీఫ్ కూడా బీసీ వ్యక్తే అనే సంకేతాలు ఇచ్చింది. కుల గణనపై చర్చలో భాగంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కూడా బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆరోపించారు. దీంతో బీసీల నుంచి మద్దతు లభిస్తుందని ఆ పార్టీ భావిస్తున్నది. పార్టీ లైన్‌కు భిన్నంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ అంశాన్ని ఎత్తుకున్నారు. ఏడాది క్రితమే యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఏర్పాటు చేసి బీసీ సంఘాలను ఏకం చేసే ప్రయత్నం చేశారు. తరచూ వారితో సమావేశమవుతూ కాంగ్రెస్ 42శాతం హామీపై ఒత్తిడి తేవాలని దిశానిర్దేశర చేశారు. బీసీ సంఘాలతో పలుమార్లు భేటీ అయ్యారు.




కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సైతం ప్రభుత్వం వెల్లడించిన కుల గణన గణాంకాలను తప్పుల తడక అని విమర్శించారు. ఇటీవల హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో బీసీలతో కలిసి భారీ బహిరంగ సభ కూడా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కులగణన సర్వే వివరాలు వెల్లడించడంతో రానున్న స్థానిక ఎన్నికల్లో ఈ అంశం ప్రధానాస్త్రంగా మారింది. దేశంలో ఏ రాష్ట్రం కూడా కులగణన చేయలేదని, ఇచ్చిన మాటప్రకారం తాము చేసి చూపించామని ప్రజల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నది. సర్వేలో పాల్గొనని వారి కోసం 28 వరకు మరో అవకాశం ఇచ్చామని, దీనిని ఉపయోగించుకోవాలని బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం సర్వే చేసిందని చెబుతున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ.. కులగణన సర్వే తీరుపై విమర్శలు చేస్తున్నది. కులగణన సర్వే సరిగా చేయలేదని, బీసీ జనాభా లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ప్రభుత్వాన్ని ఎండగడుతున్నది. ఇది బీసీ వ్యతిరేక సర్కార్ అంటూ ప్రజల్లోకి వెళ్లేందుకు బీసీ నేతలను సమాయత్తం చేస్తున్నది. కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బీజేపీ.. తెలంగాణలో గ్రామస్థాయి లోకి వెళ్లేందుకు బీసీ అంశాన్ని బ్రహ్మాస్త్రంగా వాడుకోవాలని చూస్తున్నది. భవిష్యత్తులో తమ పార్టీ గెలిస్తే బీసీ అభ్యర్థే ముఖ్యమంత్రి అని ఇప్పటికే ప్రకటించింది. అంతేకాకుండా, బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా బీసీలకు ఇచ్చి.. తద్వారా లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నది. అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇటు కులగణన, అటు 4 పథకాలను ఒకే రోజు ప్రారంభించింది. ఇచ్చిన మాట అమలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగుతున్నది. ఇందులో భాగంగా శాస్త్రీయంగా, సమగ్రంగా, పకడ్బందీగా కుల గణనను నిర్వహించి.. బీసీలతోపాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓసీల జనాభా లెక్కలు తేల్చినట్టు ప్రభుత్వం ప్రకటించింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కుల గణన చేశామని ఆ పార్టీ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులకు కులగణన డేటా ఉపయోగంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్టుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను రాజకీయంగా కల్పిస్తామని, లీగల్ గా చిక్కులు వచ్చినా పార్టీపరంగా న్యాయం చేసి.. మాటకు కట్టుబడి ఉంటామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను ఒకేరోజు ప్రారంభించింది. ఈ పథకాలను గడప గడపకూ అందించాలని ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం.. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేసింది. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతోపాటు వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధుల ద్వారా కుల గణన అంశంతోపాటు 4 పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి, పార్లమెంట్ ఎన్నికల్లో కోలుకోలేని దెబ్బ తగిలిన బీఆర్ఎస్ పార్టీ మళ్లీ ప్రజల్లో సానుభూతి సాధించుకుని, వచ్చే ఎన్నికలకు సిద్ధంకావాలని చూస్తోంది. అందుకే ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంటున్నది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా కనీసం పరువు నిలుపుకోవాలని బీఆర్ఎస్ తన వ్యూహాలకు పదును పెట్టింది. ప్రభుత్వం బహిర్గతం చేసిన కుల గణన లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ఆ పార్టీ బీసీ నేతలతో విమర్శలు చేయిస్తున్నది. ఈ సర్వే పెద్ద బోగస్ అంటూ బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నది. ఇది బీసీ వ్యతిరేక ప్రభుత్వమని ముద్ర వేసేందుకు బీసీలను ప్రధానాస్త్రంగా వినియోగించుకుంటున్నది. బీసీలకు కాంగ్రెస్ సర్కారు అన్యాయం చేస్తున్నదని, అందుకే జనాభా లెక్క తక్కువ చేసి చూపిస్తున్నదని, 42శాతం రిజర్వేషన్ హామీ తుంగలో తొక్కిందంటూ విమర్శలు గుప్పిస్తున్నది.

# ఇసుక రీచ్‌ల అక్రమాలపై అధికారుల దృష్టి

- నిఘా పెంచిన అధికార యంత్రాంగం
- సిఎం ఆదేశాలతో దారికి వస్తున్న పరిస్థితి

**నల్లగొండ,ఫిబ్రవరి14( వెలుతురు ):**
ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించా లని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడంతో జిల్లా అధికారుల్లో కదలిక వచ్చింది. అలాగే సిఎస్ కూడా సమీక్షించి కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. దీంతో పరిస్థితి దారికి వస్తోంది. ఇసుక అందుబాటులో లేక ఏడాదిగా నిలిచిపోయిన నిర్మాణ పనులు పుంజుకునే అవకాశాలున్నాయి. ఇసుక రీచ్‌లను గుర్తించేందుకు మీనమేషాలు లెక్కపెట్టిన మైనింగ్ అధికారులు అక్రమ దందాను అడ్డుకునేందుకు తమ శాఖలో సరిపడా స్టాఫ్ లేదని చెబుతూ వచ్చారు. దీంతో జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, ప్రభుత్వ భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకూ ఇసుక కొరత తప్పలేదు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇండ్లు కట్టుకోవడానికి ఇసుక అందుబాటులో లేక తిప్పలు పడ్డారు. ఇదే అదనుగా ట్రాక్టర్‌కు రూ.6,500, టిప్పర్‌కు రూ.60 వేల చొప్పున ఇసుక మాఫియా వసూలు చేయడంతో నిర్మాణం రంగం కుదేలైంది.డిండి పరివాహక పరిసర ప్రాంత గ్రామాల్లో పగలు రాత్రి అంటూ తేడా ఉండదు. దుందుభి నది పరివాహక గ్రామాల్లో జేసీబీలను వాగుల్లోకి దింపి ఇసుకను తోడేస్తున్న మాఫియా, ఇసుకను జిల్లా సరిహద్దులు దాటించి హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఇక ఇసుక తరలిస్తున్న గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి. పార్టీలు, గ్రూపుల వారీగా ఇసుకను తరలించేందుకు పోటీ పడుతున్నాయి. అధికారుల చర్యలతో



పరివాహక ప్రాంత గ్రామాల్లో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ల నుంచి విముక్తి దొరుకుతుందని ఆయా ప్రాంత రైతులు అంటున్నారు. డిండి వాగు మాఫియాకు అడ్డాగా మారింది. మిడ్జిల్, తాడూరు, తిమ్మాజీపేట, తెల్కపల్లి, వంగూరు, కల్వకుర్తి, ఉప్పునుంతల మండలాల నుంచి అడ్డగోలుగా ఇసుక తరలిస్తున్నా మైనింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారు. కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి మండలాల్లోని చిన్నా చితక వాగులను వదలని ఇసుక మాఫియా పొలిటికల్? సపోర్ట్?తో వాగులను తోడేస్తున్నా పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇసుక దందాకు అడ్డుకట్ట పడుతుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం నేలచూపులు చూస్తున్న విషయ విదితమే. దీనికితోడు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇష్టారాజ్యంగా ఇసుక తోడేస్తుండటం, అధికారులు, కాంట్రాక్టర్లు వారితో మిలాఖతై ఇసుక దోపిడీకి తెరలేపడం ఆదాయంపై తీవ్రంగా ప్రభావం చూపిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా టీజీఎండీసీ ఆదాయం గణనీయంగా పడిపోయింది. పరిస్థితి ఇలాగే ఉంటే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులే మళ్లీ పునరావృతమయ్యే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఇసుక ఆదాయాన్ని రూ.832 కోట్లకు పెంచాలని టీజీఎండీసీ ల క్ష్యంగా పెట్టుకున్నది. ఇసుక రీచ్‌ల వద్ద మూ డు షిఫ్టుల్లో పనిచేసే విధంగా ప్రణాళికలు రూ పొందించింది. అయితే, కంచె చేను మేసిన చందంగా మైనింగ్, రవాణా, విజిలెన్స్ విభాగం అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ లక్ష్యాన్ని అందుకుంటుందా అన్నది చూడాలి.డిండి వాగులో ఇసుకను తోడే ప్రాంతాలను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఇసుక తోడేందుకు వాడే హిటాచీ, జేసీబీలు, రవాణకు వాడే ట్రాక్టర్లు, టిప్పర్లను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. ఇసుకతో పాటు మైనింగ్ దందాకు అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు. ఇసుక దందాను అడ్డుకునేందుకు డీఎస్పీ నేతృత్వంలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశారు. మైనింగ్ శాఖ గుర్తించిన రీచ్ ల నుంచి సాండ్‌ట్యాక్సీ ద్వారా ఇసుక వినియోగానికి అనుమతులు ఇవ్వనున్నారు. అధికారికంగా గుర్తించిన ఇసుక రీచ్‌ల వద్ద మైనింగ్, రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు. బుక్ చేసిన ట్రాక్టర్లకు కూలీలతో ఇసుక తవ్వకునేలా నిబంధనలు విధించారు.రు. ఇసుక తవ్వకాలకు సాయంత్రం 5 వరకు సమయం కేటాయించి, బుక్ చేసుకున్న వారు రీచ్‌ల వద్ద కూపన్లను ఇస్తే ఇసుక తరలించడానికి అనుమతిస్తారు.

## పెళ్లిళ్లపై బంగారం ధరల ప్రభావం

- రోజురోజుకూ పెరుగుదలతో ఆందోళన
- ధరలను అందుకోలేక పోతున్న సామాన్యులు

**విజయవాడ,ఫిబ్రవరి14( వెలుతురు ):**
అసలే మాఘమాసం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో మార్చి 26 దాకా లక్షలాది పెళ్లిళ్లు జరగనున్నాయి. దీంతో పెరిగిన బంగారం రేట్లను చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. క్రమంగా బంగారం ధరలు పెరుగుతూ హడలెత్తిస్తున్నాయి. పుస్తెలు చేయించడాని కే మూర్చ వచ్చేంతగా ధరలు పెరుగుతున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర దాదాపు 80వేలకు చేరువలో ఉంది. వెండి ధర కిలోపై రూ.వెయ్యి పెరిగి రూ. లక్షా7వేలుగా నమోదైంది. ఎన్నడూ లేని విధంగా రూ.86 వేలు దాటిన బంగారం ధరలను చూసి అందరూ షాక్ కు గురవుతున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో జనవరి 1న 24 క్యారెట్ల బంగారం రూ.78వేలు, 22 క్యారెట్ల బంగారం రూ.71,500 పలికింది. నెల వ్యవధిలోనే బంగారం ధర రూ.8వేలకు పైగా పెరగడం గమనార్హం. అమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడ్తున్నది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియాలో తమ పెట్టుబడులను ఉపసంహరిం చుకుంటుండడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఫలితంగా దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడ్తుండడం వల్లే గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. మున్ముందు 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష దాటడం ఖాయమని అంచనా వేస్తున్నారు. పెళ్లిళ్ల సమయంలో బంగారం రేట్లు అనూహ్యంగా పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. నిజానికి జనవరి 30న మాఘమాసం ప్రారంభమైంది. ఫిబ్రవరి 2 నుంచి మార్చి 26 వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది పెళ్లిళు ్ల, గృహప్రవేశాలు జరగనున్నాయి. తెలుగిండ్లలో బంగారం లేకుండా పెళ్లిళ్లు జరగవంటే అతిశయోక్తి కాదు. ఆయా కుటుంబాలు తాహతును బట్టి పెళ్లి కూతుర్లకు, ఆడపడుచులకు తులాల కొద్దీ బంగారు ఆభరణాలు కొనడం ఆనవాయితీ. కానీ పెరిగిన బంగారం ధరలతో వధువుల తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. అలాగే పట్టుచీరలు, ఆహార పదార్థాలతో పాటు అన్ని వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీ సీ సీ బీ బ్యాంకు నూతన భవన నిర్మాణం కు జరిగిన శంకుస్థాపన

- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే లు మల్ రెడ్డి రంగారెడ్డి, బుయ్యని మనోహర్ రెడ్డి లు



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 14:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో శుక్ర వారం నాడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ బ్యాంకు ప్రధాన కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ,తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, నియోజకవర్గం లోని పలు పిఎసిఎస్ ల చైర్మన్ లు, డైరెక్టర్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు , రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోహెడ ఫ్రూట్ మార్కెట్లో నూతన గోదాములు ప్రారంభం

- కోహెడ ఫ్రూట్ మార్కెట్లో వేల కోట్ల తో నిర్మాణాలు: ఎమ్మెల్యే రంగారెడ్డి





**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, ఫిబ్రవరి 14:** ఇబ్రహీం పట్నం నియోజక వర్గంలో ఉన్న తుర్క యాంజాల్ రైతు సేవా సహకార సంఘం ,కోహెడ ఫ్రూట్ మార్కెట్ ఆవరణలో 3 కోట్ల 25 లక్షల వ్యయం తో నిర్మించిన రెండు 5000 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోదాములు,1500 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల కోల్డ్ స్టోరేజీ లను నిర్మించగా వాటిని ముఖ్య అతిధిగా హాజరై ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శుక్ర వారం నాడు ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య , గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి తో పాటు ఈ కార్యక్రమం లో ఎఫ్సీఎస్ డైరెక్టర్ లు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ ముఖ్యమంత్రి అయినప్పుడే నిజమైన తెలంగాణ రాష్ట్రం ఏర్పడినట్లు.

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:** హైదరాబాద్ లోని జలవిహార్ లో మాజీ హోంశాఖ మాత్యులు,రాజ్యసభ సభ్యులు టి. దేవేందర్ గౌడ్ రచించిన "విజయ తెలంగాణ" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చంద్ర మోహన్ రాయి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోద రవీందర్. జాజుల మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు కు ముఖ్యమంత్రి పీఠం దక్కినప్పుడే నిజమైన తెలంగాణ రాష్ట్రం ఏర్పడినట్లు అని 62 శాతం ఉన్నటువంటి బీసీలు ఇప్పటికీ ఓట్లు వేసే యంత్రాలు గానే ఉన్నారని అరశాతం లేని వాళ్ళు కూడా ముఖ్యమంత్రి పదవులు అనుభవిస్తున్నారని సామాజిక తెలంగాణ కోసం బడుగు బలహీన వర్గాలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## కెపిహెచ్బి నూతన సిఐ కి శుభాకాంక్షలు వెల్లువ..



**కూకట్ పల్లి ఫిబ్రవరి 14 వెలుతురు:** కూకట్పల్లి కెపిహెచ్బి కాలనీ నూతన సీఐ గా రాజశేఖర్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి సిఐని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ మాస్ మీడియా డైరీ ఆవిష్కరణ చేసిన డాక్టర్ బి వెంకటేశ్వరరావు రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 14:** శుక్రవారం రోజున రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ ఆఫీస్ లో తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మాస్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి వెంకటేశ్వరరావు గారు చేతుల మీదుగా ఆవిష్కరించినైనది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ హెల్త్ ఎడ్యుకేషన్ మాస్ మీడియా ఆఫీసర్స్ వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలను మరియు సమాచారాలను, ర్యాలీలు నిర్వహించడంలో, అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంలో ప్రజలకు అవగాహన కల్పించడంలో ఆరోగ్య బోధకులు చాలా ముందంజలో ఉండి పనిచేస్తున్నారని, వారి సేవలను జిల్లా వైద్యాధికారి కొనియాడారు. అలాగే ఇకముందు కూడా ప్రజ లకు వచ్చే రోగాల పట్ల, ప్రజలకు వచ్చే సమస్యలపై, అవగాహన కల్పించడంలో, ప్రజలను చైతన్యవంతులుగా చేయడంలో, ముందుండి పనిచేయాలని తెలియచేశారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. శ్రీనివాసులు, ఎం.సీ హెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పూనమ్, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాకేష్, డి పి హెచ్ ఎన్ మన్మతమ్మ, తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ మాస్ మీడియా ఆఫీసర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జె శ్రీనివాసులు, రంగారెడ్డి జిల్లా హెల్త్ కేటర్ రాజేశ్వర్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రవి కుమార్ రెడ్డి, డి ఎం ఎం హెచ్ ఓ సి సి సురేష్, మరియు హెల్త్ ఎడ్యుకేటర్లు లక్ష్మీ శ్రీవాణి, మనీ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో 40 మంది జవాన్లు అమరులైన రోజు.. మిమ్మల్ని, మీ త్యాగాన్ని మరచిపోమంటూ నివాళులు


### బిజెపి నాయకులు మరియు గ్రామ ప్రజలు

**ఆదిభట్ల వెలుతురు ఫిబ్రవరి 14:** ఆదిభట్ల మున్సిపాలిటీలోని 121,124 బూత్ అధ్యక్షులు ముద్దం భరత్ గౌడ్, నోముల రాజు ఆధ్వర్యంలోనే కొంగరకలాన్ గ్రామ చౌరస్తాలోని ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి మాజీ అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ పుల్వామా దాడిని ఖండిస్తూ అమర జవాన్లకు నివాళులర్పించి భారత చరిత్ర పుటల్లో చీకటి రోజుగా నిలిచిన రోజు 2019 ఫిబ్రవరి 14, తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపి భరతమాత రక్షణ కోసం ఆనందంగా విధులకు వెళ్తున్న సమయంలో ఒక ఆత్మాహుతి దాడి చేసిన పనికి 40 మంది జవాన్లు అమరులైన రోజు.. అవును జమ్మూకాశ్మీర్ లో పుల్వామా దాడి తో దేశం ఒక్కసారి ఉలిక్కి పడింది. ఒకే సారి 40 మంది జవాన్లను దేశం దూరం చేసుకుంది. భరతమాత ఒడిలో శాశ్వత నిద్రకు చేరుకున్నారు. శ్రీనగర్ జాతీయ రహదారిలో పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRFP) సిబ్బంది కాన్వాయ్ మీద



ఆత్మాహుతి దాడి చేసి నేటికీ ఆరు సంవత్సరాలు పూర్తయ్యాయి. రంగారెడ్డి జిల్లా బిజెపి మీడియా సెల్ కన్వీనర్ ఉడతల అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఈ దాడిని ఖండిస్తూ.. పుల్వామా దాడి ఘటన మన దేశానికి ఒక చీకటి రోజు అంటూ అమరవీరులకు నేడు నివాళులు అర్పిస్తూ పాకిస్తాన్నీ ఉగ్రమూకల దాడిలో వీరమరణం పొందిన అమర జవాన్ల సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరవరని.. ఇదే వీర సైనికుల సేవలను స్మరించుకుంటూ.. కొంగరకలాన్ బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పి మధుసూదన్, ఆదిభట్ల మున్సిపాలిటీ ఎస్టీ మోర్చా అధ్యక్షులు సభావత్ రమేష్, ఉడుగుల మధుసూదన్ గౌడ్ రామగుల్ల శ్రీనివాస్ రవి ముదిరాజ్ అంజయ్య గౌడ్ కిష్టయ్య గౌడ్ సత్యనారాయణ గౌడ్ కుమార శ్రీనివాస్ రాజు సత్తయ్య గోపాల్ సర్వయ్య జంగయ్య జగదీష్ వీరస్వామి రాము మధుసూదన్ గౌడ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## వినికిడి ఆరోగ్య సంరక్షణలో ఒక అద్భుతమైన ముందడుగు



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:** భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కూకట్ పల్లి లో డాక్టర్ రావుస్ ఈ.ఎన్. టి ఆసుపత్రిలో ఏషియన్ పసిఫిక్ కాన్ఫరెన్స్ కాక్లియర్ ఇంప్లాంట్ కాన్ఫరెన్స్ ను నిర్వహించారు ఆస్పత్రి నిర్వాహకులు. దీనిలో భాగంగా నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్ లో వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు డాక్టర్లు సైంటిస్టులు పాల్గొన్నారు. భారతదేశంలో వినికిడి ఆరోగ్య సంరక్షణలో ఒక అద్భుతమైన ముందడుగుగా రావుస్ ఈ.ఎన్. టి ఆసుపత్రి వేస్తుందని నిర్వాహకులు వెల్లడించారు. దీనిలో భాగంగా అడ్వాన్స్ బయోనిక్స్ సంస్థ సహకారంతో మొట్టమొదటిసారిగా ఈ కాన్ఫరెన్స్ కూకట్ పల్లిలో నిర్వహించడం జరిగిందని రావుస్ ఈ.ఎన్. టి హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ రావు తెలిపారు. దీనిలో భాగంగా ఈ కాన్ఫరెన్స్ లో ముఖ్యంగా కాక్లియర్ ఇంప్లాంట్ ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీని ఎలా ఉపయోగిస్తారు అనే దానిపైన వక్తలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశంలో ఈ.ఎన్. టి లో అత్యాధునిక వైద్యాన్ని అందించేందుకు తాము ఎప్పుడు ముందుంటామని సర్జరీల విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. పిల్లలలో పుట్టుకతో హియరింగ్ సమస్యలు ఉన్న వాటిని అత్యాధునిక వైద్యాన్ని ఉపయోగించి వైద్య చికిత్స అందించేందుకు కాన్ఫరెన్స్ ఎంతగానో ఉపయోగపడనిందన్నారు.

## ఎల్లమ్మ చెరువు లో గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..

**కూకట్ పల్లి ఫిబ్రవరి 14 వెలుతురు:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరికరణ పనులలో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనుల్లో భాగంగా గుర్రపు డెక్క తొలగింపు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. గుర్రపు డెక్క తొలగింపు ద్వారా దోమల బెడద తగ్గుతుందని అన్నారు. అదేవిధంగా చెరువు సుందరికరణలో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం



ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ కొరకు ఎం ఎల్ ఓ ఆయిల్ బాల్స్ ను చెరువులో వేశారు. ఆయిల్ బాల్స్ ను చెరువులో వేయడం వల్ల లార్వ దశలోనే దోమలు మృతి చెందుతాయి కనుక దోమలు వ్యాప్తి జరగకుండా నియంత్రించవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, మురళి, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రులకు చట్టాలపై అవగాహన సదస్సు

- తేది 18.02.2025 రోజున మధ్యాహ్నం 1.00 గంటలకు హరిహర భవన్ లో సమావేశం
- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి జే.వెంకట్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:** హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులు క్లినిక్ లు,అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు విధిగా చట్టాలపై అవగాహన కలిగి సేవలు అందించాలని,తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ జిల్లా లోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులు తగిన వసతులు, సదుపాయాలు, అర్హత కలిగిన డాక్టర్లు సిబ్బందిచే నాణ్యమైన సేవలు రోగులకు అందించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నట్లు అయన తెలియజేసినారు. అన్ని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు, డాక్టర్లకు, రేడియోలజిస్టులకు తేదీ 18.02 2025న మధ్యాహ్నము 1.00 గంటలకు హరిహర కళాభవన్ , సికింద్రాబాదులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టు, లింగ నిర్ధారణ నిషేధ చట్టము, గర్భస్రావ నిషేధ చట్టము మరియు సరోగసి చట్టముపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపినారు. ఈ అవగాహన సదస్సుకు విధిగా అన్ని ప్రైవేటు ఆసుపత్రుల యజమానులు, మెడికల్ డైరెక్టర్లు, రేడియోలజిస్టులు గైనకాలజిస్టులు విధిగా హాజరు కావలసిందిగా అయన విజ్ఞప్తి చేసినారు.

## సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతికి శేరి సతీష్ రెడ్డిని ఆహ్వానించిన తెలంగాణ గిరిజన సంఘం కూకట్ పల్లి కమిటీ...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 14 వెలుతురు:**
సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం కూకట్పల్లి జోనల్ కమిటీ ఆధ్వర్యంలో నేడు కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ లో నిర్వహించనున్న సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు హాజరుకావాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ని శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ గిరిజన సంఘం కూకట్పల్లి జోనల్ కమిటీ వారు సతీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గవర్నమెంట్ రావడానికి ఎస్టీ సామాజిక వర్గం ఎంతో దోహదం చేసిందని కొనియాడారు.

## స్వామి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 14**
రెండు రోజుల క్రితం మరణించిన స్వామి కుటుంబ సభ్యులకు ఆలకుంట్ల రాజు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. తల్లి తండ్రులు కోల్పోయిన నలుగురు పిల్లలకు, మనో ధైర్యాన్ని ఇచ్చి, తాను ఆ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని, చెప్పారు. తను అందుబాటులో లేనందున, తన సోదరుడు అలకుంట్ల పాండు ద్వారా, డబ్బులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో MRPS మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, నోముల ప్రవీణ్ నోముల, విష్ణు, నోముల కృష్ణ , నోముల నర్సింహా, నోముల లింగస్వామి, నోముల అర్షిత్, లు పాల్గొనటం జరిగింది.

## సహకార సంఘాల పాలకవర్గం పదవీకాలం పొడిగింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు ):**
తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 904 సహకార సంఘాల కాలపరిమితి, 9 డీసీసీబీ ఛైర్మన్ల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గ పదవీకాలానికి ఆరు నెలల ముందే ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. ఫిబ్రవరి 15 నాటికే గడువు ముగుస్తున్నా ఇంత వరకు రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ నుంచి ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో సహకార సంఘాల పాలకవర్గ గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## రంగారెడ్డి జిల్లా కోర్టులో జిల్లా న్యాయమూర్తి హరిశ పై దాడినీ ఖండిస్తూ నిరసన తెలుపుతూ రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నిధులు బహిష్కరణ



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 14**
రంగారెడ్డి జిల్లా కోర్టులో గౌరవ జిల్లా న్యాయమూర్తి శ్రీమతి హరిశ పైన దాడిని నిరసిస్తూ రామన్నపేట సీనియర్ సీవిల్ జడ్జి కోర్టు విధులను బహిష్కరణ చేసి దాడికి పాల్పడిన నిందుతుడు కరణ్ సింగ్ పైన చర్యలు తీసుకోవాలని తోటి న్యాయవాద మిత్రులతో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంని డిమాండ్ చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్,సామాజిక కార్యకర్త డాక్టర్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్.

## నల్లవల్లి వద్ద డంపింగ్ యార్డు ను నిలిపివేయాలి: ప్రజల డిమాండ్

**టీజేఎస్ అధ్యక్షుడు, ఎం ఎల్ సి కోదండరాం ను కలిసిన నల్లవల్లి ప్రజలు, నాయకులు**



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14:**
పఠాన్చెర్వు మండలంలోని నల్లవల్లి ఫ్యారానగర్‌లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని నిలిపి వేయాలంటూ నల్లవల్లి గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల రైతులు టీజేఎస్ పార్టీకార్యాలయంలో శుక్ర వారం నాడు శాసనమండలి సభ్యులు, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ను కలసి వినతిపత్రం అందజేశారు.

ఈ అంశంపై సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని కోదండరాం వారికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పటాన్ చెరువు నియోజకవర్గ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి మరియు టీజేఎస్ నాయకులు భాదిత గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## పుల్వామా దాడి జరిగిన రోజునే భారత దేశం లో "బ్లాక్ డే " గా పిలుచుకుంటారు..

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:**
నేటితో పుల్వామా దాడికి అరేళ్లు.. ఉగ్ర ఘాతుకానికి 40 మంది సైనికులు బలైన రోజు... సరిగ్గా ఆరేళ్ళ కిందట ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో సైనిక వాహన శ్రేణిపై పాకిస్థాన్‌కు చెందిన జైషే మొహమ్మద్ ఉగ్రవాదులు ఆత్మాహుతికి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)కి చెందిన 40 సైనికులు బలయ్యారు. జమ్మూ- శ్రీనగర్ జాతీయ రహదారిపై లేత్‌పుర (అవంతిపురా సమీపం)లో 2019 ఫిబ్రవరి 14న సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఈ ఘాతుకం చోటుచేసుకుంది. జమ్మూ నుంచి సైనికులు శ్రీనగర్‌కు వెళ్తుండగా ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ సందర్భంగా జహీరాబాద్ నందు బీదర్ ఎక్స్ రోడు లో అమరవీరుల స్తుపానికి పూలమాలలు వేసి నివాళులు అరిపించడం జరిగింది. ఈ కారిక్రమంలో అడ్వికేట్ గోపాల్, రాయిపల్లి నర్సిములు, బేడబుడగజంగం యూవజన సంఘం నాయకులు ప్యార్ల నాగేష్, మాదినం శివప్రసాద్, హెూలియదాసరి సంఘం మేకల రాములు, అడ్వకేట్ గోపాల్ కృష్ణ, గువ్వాలి రామేష్,ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి మహేష్,ప్యార్ల దశరత్, కడమంచి గోపాల్,జై విజ్ఞన భారతి టౌన్ అధ్యక్షులు మహమ్మద్ ఫాయిమ్,పస్తం శ్రీనివాస్, టేకి మోహన్,జనం న్యూస్ రిపోర్టర్ ఇమ్రాన్, మరియు సిద్దేశ్వర మటం శివ స్వాములు, పాల్గొన్నాడం జరిగింది.



## క్రీడల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతి ప్రధానం చేసిన కార్పోరేటర్ దొడ్ల..



**కూకట్ పల్లి ఫిబ్రవరి 14 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ బేతల్ గాస్పల్ చర్చ్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే రోజున చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. గురువారం చర్చ్ పాస్టర్ గోపి ఆధ్వర్యంలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వారి చేతుల మీదుగా చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బేతల్ గాస్పల్ చర్చ్ పాస్టర్ గోపి గతం నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని చదువుకునే పిల్లలకు ఉచితంగా ట్యూషన్స్ చెప్తూ, భోజనం పెట్టడం అభినందించే విషయం అని అన్నారు. పిల్లలకు ఉచితంగా విద్య అందిస్తూ వారి భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తున్న పాస్టర్ గోపికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా విధులు బహిష్కరించిన లాయర్లు...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 14 వెలుతురు:**
రంగారెడ్డి జిల్లా కోర్టు హాలులో న్యాయమూర్తి పై గురువారం జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ కూకట్పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కోర్టు బార్ సోసియేషన్ ఉపాధ్యక్షులు నటరాజు, ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ యాదయ్య, కోశాధికారి ఖలీల్ పాషా, మహిళా ప్రతినిధి సదాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, భార్ సోసియేషన్ మాజీ అధ్యక్షులు అర్చన పెల్లి ప్రకాష్ రావు, శ్రీనివాస్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ ,అఖిలేష్, సీనియర్ న్యాయవాది కేసాని సురేష్ బాబు, శేఖర్ బాబు, హర్షవర్ధన్ తోపాటు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.. కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 14 వెలుతురు:**
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో గల పటేల్ కుంట పార్క్ లోని అభివృద్ధి పనులను, అలాగే వెంకటేశ్వర నగర్ పీజేఆర్ ఫంక్షన్ హాల్ వద్ద సివరేజ్ పనులను హెచ్ఎండిఏ, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్, ఎస్ బి అధికారులతో కలిసి శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పటేల్ కుంట పార్క్ లో సెప్టిక్ ట్యాంక్, క్యాంటీన్ షెడ్, వాకింగ్ ట్రాక్, పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డి ఈ రామారావు, ఏ ఈ నైన శ్రీ, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక, సీనియర్ సిటిజన్ సభ్యులు, స్థానిక నాయకులు పడిగేశ్వరరావు, చెన్నారావు, పర్వతాల సతీష్ కుమార్, మూకయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి సీఐ రాజేష్ కు శుభాకాంక్షలు తెలిపిన కృష్ణ రాజు పుత్ ...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 14 వెలుతురు:**
కూకట్ పల్లి నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్, బాలాజీ నాగర్ సెక్టార్ ఎస్ఐ లుగా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరావు, నర్సిమా కేతావత్ లను శుక్రవారం బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ మర్యాద పూర్వకంగా కలసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వరూప గౌడ్, బండి సుధ, ఎండీ అక్బర్, శ్రీకాంత్ ముదిరాజ్, పండు ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండీ. జంగీర్, కూకట్పల్లి యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కలికోట శంకర్, శ్రవణ్, బాలాజీనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుల్తాన్, అంజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శంకర నాయక్, బాలయ్య, వీరన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మా నాన్న, గురువులు చెప్పలేనిది, సాహిత్యం చెప్తుంది

- సామాజిక రుగ్మతలను, రూపుమాపడానికి సాహిత్యం దోహదపడుతుంది
- తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఆనంద్ చారి



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 14**
శుక్రవారం రోజున ఉదయం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట తెలుగు విభాగం మరియు తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా సంయుక్త నిర్వహణలో, కవిత్వం, కథ,పాట రచనపై కార్యశాల నిర్వహించబడింది. ఉదయం 11 గం.లకు ప్రారంభ సభ ప్రిన్సిపల్ ఆచార్య రాహత్ ఖానం అధ్యక్షతన జరిగింది. కార్యశాల ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె . ఆనందాచారి మాట్లాడుతూ అమ్మా నాన్నలు గురువులు కూడా చెప్పలేరని వాళ్లను సాహిత్యం చెపుతుందని సాహిత్యం పుస్తకల ద్వారా భర్తి చేస్తుందని, మనిషిని, మనిషిగా ప్రేమించడం నేర్పిస్తుందని, ప్రకృతికి మనిషికి జరిగే సంఘర్షణల ద్వార కవిత్వం పుట్టుకొస్తుందని మనిషి యంత్రాన్ని తయారుచేసిన ఆ యంత్రం మనిషి ఆధీనంలోనే, ఉంటుందని మనిషి మెదడే అన్ని యంత్రాల ఆవిష్కరణకు కారణమని పరుల కోసం పాటుపడని మనిషి వ్యర్థమని సినారె అన్నారని, సాహిత్యం వినే తత్వాన్ని నేర్పిస్తుందని, మెదడు ను మించింది. లేదని మెదడు సృజనాత్మక కలిగి జ్ఞానాన్ని పెంపొందిస్తుందని, సాహిత్యం సృజనాత్మక ఉన్న పరిస్థితుల నుంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం, సాహిత్యం ద్వారా వస్తుందని, సామాజిక రుగ్మతలను రూపుమాపటానికి సాహిత్యం దోహదపడుతుందని, వట్టి కోట అల్వార్ స్వామి నేల ఇది అని పుస్తకాలు చదవడం చదువు కాదని పరిసరాలలో జరిగే సవాళ్లను అవగాహన చేసుకోవాలని సాహిత్యం ద్వారా అనేక విషయాల అవగాహన కలుగుతుందని, జీవితాన్ని ఎలా ముందుకు సాగాలో నేర్పిస్తుందని, 17వ శతాబ్దం నాటి వేమన పద్యాలు ఈనాటికి కూడా వాస్తవంగా కనిపిస్తున్నాయని మానవత్వం నిండిన మనిషిగా జీవించడం నేర్చుకోవాలని, మంచి మనిషిగా జీవించేవాడే దేవుడని దేవుడు లాగా మానవత్వం గల మనిషిగా మారాలని సాహిత్యం పుస్తకంలో లేనటువంటి విషయాలను తెలియజేస్తుందని అన్నారు. కార్యశాల కన్వీనర్ మరియు తెలుగు శాఖ అధ్యక్షులు డా.తందు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులలో సృజనాత్మక విలువల్ని పెంపొందించడానికి కార్యశాల ఉపయోగపడుతుందని ఈ కార్యశాలలో ఈరోజు డిగ్రీ ప్రథమ ద్వితీయ తృతీయ విద్యార్థులు 70 మంది హాజరై శిక్షణ పొందారని అన్నారు. ఈ కార్యశాలలో ప్రముఖ కవి రచయిత పేరు మాళ్ల ఆనంద్ కథ నిర్మాణము వస్తువు రచన విధానంపై అవగాహన కల్పించారు. ప్రముఖ కథా రచయిత డాక్టర్ సాగర్ల సత్తయ్య కవిత్వం వస్తువు నిర్మాణ పద్ధతులు అనే అంశంపై అవగాహన కలిగించారు. ప్రముఖ కవి తెలంగాణ సాహితి హైదరాబాద్ నగర కార్యదర్శి ఏభూషి నరసింహ పాట వస్తువు నిర్మాణ పద్ధతులు అనే అంశంపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎండి హసేన విశిష్ట అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు ,డాక్టర్ రాచమల్ల శ్రీనివాస్ ,తెలుగు అధ్యాపకులు ఏ. ఆంజనేయులు తెలంగాణ సాహితి జిల్లా ఉపాధ్యక్షులు బోర్డు గోపికృష్ణ, సాహితీ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి , శ్రవన్, అందోజు నాగభూషణం మొదలగు వారు పాల్గొన్నారు.

# బిజెపి ఎంఎల్ సి అభ్యర్థులను గెలిపించండి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి పిలుపు



వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 14



రాబోయే శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు కాగజ్ నగర్ పట్టణ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాల్క కొమరయ్య బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని అన్నారు . శాసన మండలి లో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. సమావేశానికి పట్టణ అధ్యక్షులు శివకుమార్ ఆధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరభద్ర చారి, అశోక్, అర్జున్, రాణి, నానాజీ, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

# కాసిపేటను 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 14

సమాజంలో చదువు రాని వారి కోసం చదువుకున్న మనం బాధ్యత వహించి చదువు చెప్పాలని, కాసిపేటను 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్లో అక్షర వాలంటీర్లు, సూపర్వైజర్లకు చదువు నేర్పించడంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి లలిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వయోజన విద్య, వెనుకబడిన తరగతుల అభివృద్ధి, మైనార్టీ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, విద్యాశాఖల అధికారులు తమ పరిధిలోని సిబ్బంది సమన్వయంతో కాసిపేట మండలంలో 100 రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించాలని, ఇందు కొరకు అన్ని శాఖలు సహాయ సహకరాలు అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కాసిపేట మండలంలోని 2 వేల 5 మంది మహిళలు, 1,447 మంది పురుష నిరక్షరాస్యులకు చదువు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అధికారులు, సిబ్బంది, అక్షర వాలంటీర్లు, చదువుకున్న వారు తమ వంతు బాధ్యత వహించి అక్షరాస్యులుగా మార్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి కె.చౌదరి, క్వాలిటీ ఎడ్యుకేషన్ సమన్వయకర్త సత్యనారాయణ మూర్తి, సమన్వయకర్తలు, రీసోర్స్ పర్సన్లు, అక్షర వాలంటీర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో బాబు

- అభినందనలు తెలిపిన మంత్రి పార్థసారధి

విజయవాడ,ఫిబ్రవరి14( వెలుతురు ):



దేశంలోని ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో నాలుగో స్థానంలో నిలిచిన ఏపీ సీఎం చంద్రబాబుకు.. గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అభినందనలు తెలిపారు. ఇండియాటుడే సర్వేలో చంద్రబాబు నాలుగో స్థానంలో నిలవడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే ఐదో స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరుకోవడం సంక్షేమం కోసం ఆయన పడుతున్న శ్రమ, పట్టుదలతో పనిచేస్తున్న తీరుకు నిదర్శనమన్నారు. కొద్ది నెలల్లోనే రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించడం ప్రజలకు, పెట్టుబడి దారులకు ఆయన మీద ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఐదేళ్లపాటు అన్ని రంగాల్లో విధ్వంసాన్ని చవిచూసిన రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతి పట్టా లెక్కించేందుకు ముఖ్యమంత్రి నిరంతరం శ్రమించడం అందరికీ మార్గదర్శకమని తెలిపారు. ప్రజలకు వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయటానికి, యువతకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని సీఎం ముందుండి నడిపిస్తున్నారన్నారు. సీఎం మార్గదర్శకత్వంలో తాము కూడా అన్ని విధాలుగా కష్టపడుతున్నామని తెలిపారు. ఎన్నికల హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి 20 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆశయాన్ని ప్రభుత్వం త్వరలోనే చేరుకుంటుందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.

## మల్కాపూర్ లో ఈ నెల 15 నుంచి 17 వరకు

# శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

**శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మాహాసంస్థాన పీఠాదీశ్వరులు జగద్గురు శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామి రాక**

వెలుతురు మల్కాపూర్, తూప్రాన్, ఫిబ్రవరి, 14:

మల్కాపూర్ లో ఈ నెల 15 నుంచి 17 వరకు శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మాహాసంస్థాన పీఠాదీశ్వరులు జగద్గురు శ్రీ అభినవోద్ధండ విద్యాశంకర భారతీ మహాస్వామి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు అమిరిశెట్టి సతీష్ కుమార్, వీణ లు తెలిపారు. కార్యక్రమ వివరాలు ఇలా ఉన్నాయి. ఫిబ్రవరి 15 శనివారం ఉదయం 8 గంటలకు గురువందనం, వేధస్వస్తి, గో పూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం,





పంచగవ్య ప్రాశన, ఋత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, అఖండదీప స్థాపన, వాస్తు, యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ సహిత సర్వతిభద్ర మండపారాధనలు, ప్రధాన కలశ స్థాపనములు, సాయంత్రం 5 గంటలకు అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, మూల మంత్ర జపములు, జలాదివాసం, ప్రదోషకాల పూజలు, హారతి, మంత్ర పుష్పం, చతుర్వేద స్వస్తి, తీర్థప్రసాధ వితరణ.

16వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు గురువందనం, వేధ స్వస్తి, ప్రాతః కాల అర్చనలు, మూల మంత్ర జపములు, హెూమములు, రుద్ర హెూమం, మహస్నపనం, సాయంత్రం 5 గంటలకు ప్రదోష కాల అర్చనలు, మూల మంత్ర జపములు, దాన్యాధివాసము, ఫల, పుష్ప, శయ్యాధివాసములు, హారతి మంత్ర పుష్పము. చతుర్వేద స్వస్తి, తీర్థ ప్రసాదాలు వితరణ. 17వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు గురువందనం, గణపతి పూజ, పుణ్యాహవచనము, గర్త సంస్కారములు, ఉదయం 10:59 గంటలకు శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మాహాసంస్థాన పీఠాదీశ్వరులు జగద్గురు శ్రీ అభినవోద్ధండ విద్యాశంకర భారతీ మహస్వామి వారి కరకమలములచే యంత్ర ప్రతిష్టా సుముహూర్తం వరుణ కలశ అభిషేకం, ప్రాణ ప్రతిష్ట, కలన్యాసములు, నేత్రోన్మిలీనం, బలిహారణ, దేను, కుంభ, అగ్ని, ధర్పణ దర్శనము, ప్రథమ దర్శనము, మహ పూర్ణాహుతి కలశ ఉద్వాసన, ఆవబృతం, మహదాశిర్వచనం, పండిత సత్కారం, తీర్థ ప్రసాదాలు వితరణ, అనంతరం “మహ అన్నదాన” కార్యక్రమం నిర్వహిస్తున్నదున పరిసర ప్రాంతాల భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆలయ ధర్మకర్తలు అమిరిశెట్టి సతీష్ కుమార్, వీణ లు తెలిపారు.

# మహిళలు ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలు..!

- భారత సంస్కృతికి విశేష కృషిచేసిన అహల్యా బాయి హెూల్కర్...
- వ్యవసాయం అనేక విషయాల సమ్మిళితం.... పాడి, పంట రైతుకు రెండు కళ్ళు.....

కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 14:



ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మహిళలు మూల స్తంభాలాంటివారని, నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని , గృహిణిగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే పలు వ్యాపారాలు, వృత్తులు, ఉద్యోగాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ విజయాల బాటలో పయనిస్తున్నారని మహిళా సాధికారత , వ్యాపార వ్యవస్థాపకత కమిటీ చైర్మన్ బెల్లం మాధవి తెలిపారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం రోజున మహిళా ఆర్థిక స్వాలంబన, అభివృద్ధి అంశంపై స్వశక్తి మహిళలకు సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆమె మాట్లాడుతూ మహిళలు చిన్న తరహా, కుటీర పరిశ్రమల వంటివి స్థాపించి తాము స్వయం ఉపాధి పొందడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. మహిళలకు ఆసక్తి ఉన్న రంగంలో ఉపాధి అవకాశాలను వెతుక్కుని స్థిరపడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలను శక్తివంతం చేయడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వివిధ రంగాల్లో అనేక మహిళా సాధికారత కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రధానంగా సాధికారత అంటే బాధ్యత తీసుకునే సామర్థ్యమని , జీవితంలో తమ ఎంపికలను తామే నిర్ణయించుకునే హక్కు మహిళలకు ఉందన్నారు. అలాగే లింగ సమానత్వం, లైంగిక వేధింపులు, గృహహింస, చట్టపరమైన హక్కుల వంటి అంశాలపై అవగాహన పెంచడానికి , సాంప్రదాయ నైపుణ్యాలను అప్ గ్రేడ్ చేయడానికి, అదే సమయంలో కొత్త నైపుణ్యాలను ప్రోత్సహించడానికి వివిధ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలలో మహిళలు తప్పకుండా పాల్గొనాలన్నారు. ఇవన్నీ కూడా మహిళలకు సాధికారత కల్పించే అంశాలేనన్నారు. ముఖ్యంగా మహిళలు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, జీవనోపాధిని మెరుగుపరచుకోవాలన్నారు. అనంతర కాలాంశంలో లోకమాత , ధీరవనిత అహల్యబాయి హెూల్కర్ గురించి కేశవ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్, స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా ప్రాంత మహిళా ప్రముఖ్,డా. కల్లెం స్వప్న మాట్లాడారు. భారతదేశ సంస్కృతికి అహల్య భాయి విశేష కృషి చేశారని, ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఆమె పేరిట శ్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పారని చెప్పారు. పరిపాలన సమయంలో అహల్య భాయి సేవకు, దానధర్మాలకు మారుపేరుగా నిలిచారన్నారు. మమ్మదీయుల దాడుల్లో శిథిలమైన అనేక దేవాలయాలను పునర్నిర్మించారన్నారు. హిందూ ధర్మ పునరుత్తేజ్జానికి ఆమె విశేష కృషి చేశారన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పాడిపంట, రైతు ఆర్థిక స్వాలంబన సెమినార్ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఎన్నారై సామ ఎల్లారెడ్డి హాజరై మాట్లాడారు. వ్యవసాయం అనేక విషయాల సమ్మిళితమని , ప్రధానంగా వ్యవసాయభివృద్ధి, గ్రామీణభివృద్ధితో దగ్గరి సంబంధం కలిగి ఉందన్నారు. గ్రామీణ జనాభాలో ఎక్కువమంది ఏదో రూపంలో వ్యవసాయంలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. అత్యధిక వ్యవసాయ ఉత్పత్తి గ్రామీణ ప్రాంతాల్లోనే జరుగుతుందన్నారు. రసాయన వ్యవసాయం కంటే ప్రకృతి వ్యవసాయమే సంపూర్ణ వ్యవసాయ విధానమే శ్రేయస్కరమన్నారు. ప్రకృతి వ్యవసాయం నేల పునరుత్పత్తి , నీరు, గాలి నాణ్యతను



మెరుగుపరచడంలో సహాయపడుతుందని, పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని ఉత్పత్తి చేస్తుందన్నారు. సమగ్ర వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, పంటలతో అనుసంధానానికి ఎన్నో రంగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా రైతులు వారి ప్రాంతంలో ఉన్న వనరులను అనుసరించి వ్యవసాయంపై శ్రద్ధ చూపితే మన సాంప్రదాయ వృత్తిగా ఉన్న వ్యవసాయంలో అంటూనే కుటుంబానికి అదనపు ఆదాయం , ఉపాధి కలిగించుకోవచ్చన్నారు. పాడి పశువులు , సేంద్రియ ఎరువుల ఉత్పత్తి , కూరగాయల సాగు వంటివి సమగ్ర వ్యవసాయ విధానంలో రైతులకు అనుకూలమైనవన్నారు. సమగ్ర వ్యవసాయ విధానంతో రైతుకి ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయానికి ప్రగతి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ జాగరన్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా సహా ప్రముఖ్ బల్ల స్వప్న, రాష్ట్ర సేవికాసమితి జిల్లా కార్యవాహిక బూర్ల విజయలక్ష్మి, సహా కార్య వాహిక కామారపు మంజుల, నగర కార్యవాహిక కల్లెం కవిత, పాక సంధ్య రేఖా, రమ, స్వరూపరాణి , ప్రముఖ న్యూట్రిషనిస్ట్ కాచం దీప్తి లతో పాటు కరీంనగర్ డైరీ చైర్మన్, స్వదేశీ మేళ కన్వీనర్ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేద్దాం...

## - మంచిర్యాల సి.ఐ. ప్రమోద్

వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధిం బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 14



యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేద్దామని మంచిర్యాల సి.ఐ. ప్రమోద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్, మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా నిర్వహించి యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ మనీషా రాథోడ్, కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి. సులేమాన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల సి.ఐ. మాట్లాడుతూ బాలబాలికలు, యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా, యువత తాము ఉన్న పరిసరాలలో ఇతరలు ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లయితే వెంటనే డ్రగ్స్ హెల్ప్ లైన్ నం. 14446 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని, సామాజిక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించి, యాంటీ డ్రగ్స్ సంబంధిత వివరణాత్మక వీడియోలను స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ రేఖ, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సందీప్, సంబంధిత అధికారులు, అధ్యాపక వర్గం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధిపైనే దృష్టి

- ప్రైవేటీకరణ ఆ లోచన కేంద్రానికి లేదు
- మరోమారు స్పష్టం చేసిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ

**ఒంగోలు,ఫిబ్రవరి14( వెలుతురు ):**
విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ మరోమారు స్పష్టం చేశారు. దీనిని పునరుద్ధరించేందుకే నిధులు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలో పర్యటించిన సందర్భంగా మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కొన్ని కారణాల వల్ల నష్టాల్లో ఉందన్నారు. దేశంలో అత్యున్నతమైనది విశాఖ స్టీల్ ప్లాంట్ అని ఆయన అభివర్ణించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని కేంద్రం కేటాయించిందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితోనే ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో విశాఖ స్టీల్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ని నష్టాల్లో నుంచి లాభాల్లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివరించారు. మరోవైపు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి ఇటీవల విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో పర్యటించారు. ఆ క్రమంలో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సంస్థ ప్రైవేటీ కరణ జరగదని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి భరోసా ఇచ్చారు. కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామి విశాఖపట్నం పర్యటనలో ఆయన వెంట శ్రీనివాస వర్మ ఉన్నారు. అలాగే ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం భారీగా నిధులు సైతం కేటాయిస్తుందన్న సంగతి తెలిసిందే. గత వైకాపా ప్రభుత్వం సంస్థ ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోయింది. అంతేకాకుండా.. కేంద్రంతో ఈ అంశంపై వైసీపీ ఎంపీలు సైతం కనీసం ఎప్పుడు చర్చించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో స్టీల్ ఉద్యోగులు ఆందోళనలకు దిగారు. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరాక కూటమిలో బీజేపీ సైతం భాగస్వామ్యం కావడంతో.. ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. అందులోభాగంగా రాజధాని అమరావతి నిర్మాణం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి భారీగా కేటాయింపులు జరుపుతోంది. ఆ క్రమంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. ఈ క్రమంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇకపై ప్లాంట్ ప్రైవేటీకరణ అన్నది ఉండదని అన్నారు.

# సీమాంతర ఉగ్రవాదంపై ఏకపక్ష నిర్ణయం

- పాక్ హక్కులకు భంగం కలిగేలా ఒప్పందం
- ట్రంప్, మోడీ ప్రకటనపై పాక్ అభ్యంతరం

**ఇస్లామాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు ):**
సీమాంతర ఉగ్రవాదంపై భారత్ అమెరికా సంయుక్త ప్రకటన ఏకపక్షమంటూ పాకిస్థాన్ విమర్శించింది. ట్రంప్,మోడీ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదానికి తన భూభాగం వాడుకోకుండా పాక్ చూసుకోవాలని పేర్కొన్నారు. దీనికి పాక్ విదేశాంగ శాఖ ఇది పూర్తిగా ఏకపక్షంగా ఉందని ఆరోపించింది. ముంబై దాడుల కుట్రదారు తహపూర్ రాణా అప్పగింతకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ‘ తహవూర్ రాణా అప్పగింతకు నా కార్యవర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచంలో అత్యంత భయంకరమైన వ్యక్తుల్లో ఒకడైన అతడు భారత్‌లో విచారణ ఎదుర్కోవాలి ‘ అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత సంయుక్త ప్రకటనలో తప్పుపట్టారు. దీనిపై ఇస్లామాబాద్ లోని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. భారత్ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని విస్మరించారంటూ ఆరోపించారు. ‘ ఇది పూర్తిగా ఏకపక్షం. తప్పుదోవ పచ్చించేది. దౌత్య నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. పాక్ త్యాగాలను లెక్కలోకి తీసుకోకుండానే దీనిలో చేర్చారు. ఇలాంటివి భారత ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం కప్పిపెట్టలేవు. ‘ అని పాక్ ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో రక్షణ పరంగా భారత్‌కు టెక్నాలజీ , ఆయుధాల సరఫరాపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రాంతీయ సమతుల్యతను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు.న భారత్‌కు ఎఫ్ 35 విమానాలు సహా పలు ఆయుధాలు విక్రయించేందుకు ట్రంప్ ఆసక్తిని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ప్రతీకార టారిఫ్‌లు సమర్థనీయం కాదు

- ట్రంప్ తీరుపై యూరోపియన్ యూనియన్



**వాషింగ్టన్,ఫిబ్రవరి14( వెలుతురు ):**
అమెరికా ప్రతీకార టారిఫ్‌లు సమర్థనీయం కాదని, ట్రంప్ తీరుపై యూరోపియన్ యూనియన్ ఆక్షేపించింది. అరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో అనేక దేశాలు పునరాలోచనలో పడుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా వీటిపై యూరోపియన్ యూనియన్ కూడా తీవ్రంగా స్పందించింది. ట్రంప్ ప్రతిపాదించిన ప్రతీకార టారిఫ్‌లలో సమర్థించుకునే అంశాలేమీ కనిపించలేదని, వీటిపై త్వరలోనే దీటుగా స్పందిస్తామని తెలిపింది. ట్రంప్ విధానం తప్పుడు దిశలో వెళ్తోందని స్పష్టం చేసింది. ‘దిగుమతులపై ప్రపంచంలో అతి తక్కువ సుంకాలను ఈయూ విధిస్తోంది. 70 శాతం దిగుమతుల పై సుంకాలే లేవు. ఎగుమతులపై అమెరికా సుంకాలను పెంచేందుకు ఎటువంటి సమర్థనీయ అంశాలు కనిపించడం లేదు. స్వేచ్ఛాయుత వాణిజ్యానికి అడ్డంకిగా మారే ఈ చర్యలపై ఈయూ త్వరలోనే దీటుగా స్పందిస్తుంది‘ అని ఈయూ కమిషన్ ఓ ప్రకటనలో వెల్లడించింది. ట్రంప్ ప్రణాళికలు సరైన దిశలో వెళ్తున్నట్లు కనిపించడం లేదని, ఆర్థిక అనిశ్చితిని పెంచడంతోపాటు ప్రపంచ మార్కెట్ల సామర్థ్యాన్ని ఇవి దెబ్బతీస్తున్నాయని పేర్కొంది. అమెరికా దిగుమతులపై ఛార్జీలు విధించే అన్ని దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ప్రణాళికపై ఆయన సంతకం చేశారు. దీంతో అంతర్జాతీయ మార్కెట్లలో ఆందోళనలు నెలకొన్న నేపథ్యంలో ఈయూ ఈ విధంగా స్పందించింది. యూరోపియన్ యూనియన్‌లోని 27 దేశాల వాణిజ్య విధానాలను యూరోపియన్ కమిషన్ సమన్వయం చేస్తుంది.

# అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్–అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన ’అవర్ జర్నీ టుగెదర్’ అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన ’హౌడీ మోదీ’, ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన ’నమస్తే ట్రంప్’ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి. ఈ పుస్తకంపై ’మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్’ అని రాసి ట్రంప్ సంతకం చేశారు. అనంతరం పుస్తకంలోని పేజీలను తిప్పుతూ వీరిద్దరూ ఉన్న ఫొటోలను మోదీకి ఆయన చూపించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ‘భారత ప్రధానికి ఆతిథ్యం ఇవ్వడం చాలా గౌరవంగా భావిస్తున్నా. చాలాకాలం నుంచి ఆయన నాకు గొప్ప స్నేహితుడు. మా మధ్య మంచి అనుబంధం ఉంది‘ అని కొనియాడారు. అటు మోదీ కూడా ఆయనపై ప్రశంసలు కురిపించారు. ‘అమెరికా అధ్యక్షుడి నుంచి నేను నేర్చుకున్నది ఏంటంటే.. ఆయన దేశ ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యమిస్తారు. ఇది అభినందించదగ్గ విషయం. ఆయన లాగే నేను కూడా భారత ప్రయోజనాలకే అధిక ప్రాముఖ్యతనిస్తా‘ అని భారత ప్రధాని తెలిపారు. ట్రంప్‌తో భేటీ సందర్భంగా మోదీ పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల పరస్పర వాణిజ్య, రక్షణబంధం బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు దేశాధినేతలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు. భారత ప్రధాని మోదీని అద్భుతమైన నాయకత్వం ఉన్న వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఈ క్రమంలో భారత్‌కు మోదీ లాంటి నాయకుడు ఉండటం గర్వ కారణమని తెలిపారు. చాలా ఏళ్లుగా మోదీ తనకు గొప్ప స్నేహితుడన్న ట్రంప్.. ఆయనను కలవడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. భారత్‌తో మా స్నేహబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందన్నారు. త్వరలో భారత్‌తో ఒక భారీ వాణిజ్య ఒప్పందం జరగనుందని, భారత్, అమెరికా కలిసి పనిచేస్తే, ప్రపంచం ఒక గొప్ప శక్తిగా మారుతుందని వెల్లడించారు ట్రంప్. ఈ సందర్భంగా ట్రంప్ ఉక్రెయిన్–రష్యా యుద్ధం ముగించడానికి తన కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తాను శాంతి కోసం పనిచేస్తున్నానని, గత పాలకుల కారణంగా అమెరికా పాలన గాడి తప్పిందన్నారు. ఇప్పుడు అమెరికాను తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నానని ట్రంప్ అన్నారు.

## సుంకాలపై వెనక్కి తగ్గేది లేదు

సుంకాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఇది దేశ హితం కోసం తీసుకున్న నిర్ణయమని అన్నారు. భారత్ ఎంత మిత్ర దేశమైనా.. పరస్పర పన్నుల విషయంలో తగ్గేదేలే అని సున్నితంగా తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో భాగంగా శ్వేతసౌధంలో ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఇరువురు నేతలు సంయుక్త విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రెసిప్రోకల్ టారిఫ్‌ల గురించి వచ్చిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. భారత్ సహా ఇతర దేశాలపై విధిస్తున్న పన్నులను సమర్థించుకొన్నారు. ‘ప్రస్తుతం మేము రెసిప్రోకల్ నేషన్ అంటే ఎదుటి దేశం ఎలా స్పందిస్తే.. అలానే ప్రతిస్పందించే దేశం..అన అన్నారు. భారత్ లేదా మరే దేశమైనా సరే.. మాపై తక్కువ పన్నులు విధిస్తే.. మేము కూడా అలానే టారిఫ్‌లు వేస్తాము. భారత్ మాపై ఎంత శాతం పన్ను విధిస్తే.. మేమూ అంతే ఛార్జి చేస్తాము. వారి సుంకాలు ఎంత ఎక్కువన్నది ఇక మా సమస్య కాదు. నా తొలివిడత పాలనలో అధిక టారిఫ్‌లపై చర్చించాము. కానీ, ఎలాంటి రాయితీలు పొందలేకపోయాం. అందుకే మేము తేలికైన మార్గాన్ని ఎంచుకొన్నాం. వారెంత విధిస్తే.. మేము అంతే ఛార్జి చేస్తాం. అమెరికా ప్రజల కోసం ఇదే సరైన చర్య అని అన్నారు. మాకు ఐరోపా అత్యంత సమస్యాత్మకం. ఎవరూ కనీవినీ ఎరుగని స్థాయిలో మాపై పన్నులు విధిస్తున్నారు. వారు చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నారు. ఆ చర్యలతో మేము ఏమాత్రం సంతృప్తిగా లేము. ఇక చైనా విషయం మరింత భయంకరం. నేను అధికారంలోకి రాక ముందు కనీసం 10శాతం కూడా పన్ను విధించేవారు కాదు. నేను తొలిసారి పగ్గాలు చేపట్టినప్పుడు వారి నుంచి వందల బిలియన్ డాలర్ల పన్నుల రూపంలో వసూలు చేశాం. మేము సరిగ్గా ఎలా చేయాలో అలానే చేశాము‘ అని ట్రంప్ వివరించారు. మోదీ–ట్రంప్ పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. 2030 నాటికి ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్ల దాటించే లక్ష్యంతో మిషన్–500ను ప్రకటించారు. ఇక మోదీ పర్యటన రోజే పరస్పర టారిఫ్‌ల విషయాన్ని ట్రంప్ ముందుగానే తెరపైకి తెచ్చి బలమైన సంకేతాలు పంపారు. ‘మూడు అద్భుతమైన వారాలు. ఇప్పటివరకు అత్యుత్తమైనవి కావచ్చు. కానీ, ‘నేడు మాత్రం అత్యంత ముఖ్యమైంది. రెసిప్రోకల్ టారిఫ్స్‘ అంటూ నర్మగర్భ వ్యాఖ్యలను పోస్టు చేశారు. మోదీతో భేటీకి కొద్ది గంటల ముందే.. అన్ని దేశాలపై పరస్పర సుంకాలను అమలు చేస్తూ.. ఫైల్‌పై సంతకం చేశారు.

# స్వచ్ఛాంధ్ర మిషన్ లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి నెలలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకోగా... ఈ నెలలో సోర్స్ రీ సోర్స్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకున్నారు. మన మూలాలు – మన బలాలు తెలుసుకునేలా, రాష్ట్రంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. జీవన ప్రమాణాలు పెంచడం, పర్యాటకరంగానికి ప్రోత్సాహం, పెట్టుబడులు ఆకట్టుకోవడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సిఎం సూచించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా కేంద్రం నిర్దేశించే లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లు అని అంతా గుర్తించాలని సిఎం అన్నారు. ఇళ్లతో పాటు... బహిరంగ ప్రదేశాలను, స్కూళ్లు, కాలేజ్ లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం ప్రతి వ్యక్తి, ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ పనిచేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో... ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవద్దని... పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థి నుంచి నాయకుల వరకు బాధ్యత తీసుకోలని సిఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఆ కార్యాలయంలో ఉండే ఉద్యోగులు అంతా కలిసి పరిశుభ్రత, ఆహ్లాదకర వాతావరణం ఉండేలా కృషి చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశ్రుభ్రంగా ఉంచడంలో బాధ్యత లేకుండా వ్యవహరించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసి, చెట్లు నరికి వేసి, అంతా క్లీన్ గా ఉండాలి, పచ్చదనం ఉండాలి అని స్లోగన్స్ ఇస్తే కుదరదని అన్నారు. పౌరులు కూడా బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవచ్చని సీఎం సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అంతా కృషి చేయాలి అన్నారు. గాలిలో నాణ్యతను పరిశీలించి సమస్య ఉన్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పెరుగుతున్న సమయంలోనే గుర్తించి ఇప్పటి నుంచే అక్కడ పరిష్కారం దిశగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వంటి శాఖల అధికారులు ఫోకస్ పెట్టాలని సూచించారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో భాగంగా పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రోగ్రస్ ను సీఎంకు వివరించారు. మొత్తం 14 ఇండికేటర్స్ లో పెట్టుకున్న లక్ష్యాలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్స్, డోర్ టు డోర్ కలక్షన్, సాలిడ్ వేస్ట్ సెగ్రిగేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కమ్యూనిటీ సోక్ పిట్స్, క్లీన్ విలేజ్, ఓడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ వంటి అంశాల్లో ఆయా జిల్లాల్లో ప్రగతిపై సిఎంకు వివరించారు. ఈ 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాకు ర్యాంకులు ఇచ్చారు. పట్టణాభివృద్ధి శాఖ పరిధిలో డోర్ టు డోర్ కలెక్షన్ కు 15 పాయింట్లు, సోర్స్ సెగ్రిగేషన్ కు 35 పాయింట్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు, లెగసీ వేస్ట్ క్లియరెన్స్ కు 10 పాయింట్లు, లిక్విట్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు ఇచ్చారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 15 పాయింట్లు, పబ్లిక్ టాయిలెట్స్ కు 10 పాయింట్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్ కు 10 పాయింట్లు, 100 శాతం డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ కు 10 పాయింట్లు, ఓడిఎఫ్ ప్లస్ మోడల్ కు 20 పాయింట్లు చొప్పున ఇచ్చారు. ఇలా మొత్తం 200 పాయింట్ల ఆధారంగా జిల్లాల ప్రోగ్రస్ పై ర్యాంకులు ఇచ్చారు.మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లా :మొత్తం 200 పాయింట్లకు గాను 129 పాయింట్లతో ఎన్టీఆర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 127 పాయింట్లతో విశాఖ రెండో స్థానంలో, 125తో ఈస్ట్ గోదావరి 3వ స్థానం, 122తో అనంతపురం జిల్లా 4వ స్థానం, 120 పాయింట్లతో అన్నమయ్య 5వ స్థానం, శ్రీకాకుళం 6వ స్థానంలో ఉన్నాయి. 118 పాయింట్లతో కడప 7వ స్థానం, 117 పాయింట్లతో గుంటూరు 8వ స్థానం, 115 పాయింట్లతో బాపట్ల 9వ స్థానం, 115 పాయింట్లతో నెల్లూరు 10వ స్థానం, 115 పాయింట్లతో వెస్ట్ గోదావరి 11వ స్థానం, 113 పాయింట్లతో అనకాపల్లి 12వ స్థానం, 111 పాయింట్లతో తిరుపతి 13వ స్థానంలో, 109 పాయింట్లతో కాకినాడ 14వ స్థానంలో ఉన్నాయి. 108 పాయింట్లతో ఏలూరు 15వ స్థానం, 108 పాయింట్లతో కృష్ణ 16వ స్థానం, 105 పాయింట్లతో కోనసీమ 17వ స్థానం, 105 పాయింట్లతో మన్యం పాడేరు 18వ స్థానం, 105 పాయింట్లతో సత్యసాయి 19వ స్థానం, 103 పాయింట్లతో పల్నాడు 20వ స్థానం, 99 పాయింట్లతో కర్నూలు 21వ స్థానం, 99 పాయింట్లతో ప్రకాశం 22వ స్థానం, 94 పాయింట్లతో నంద్యాల 23వ స్థానం, 93 పాయింట్లతో విజయనగరం 24వ స్థానం, 88 పాయింట్లతో చిత్తూరు 25వ స్థానం, 81 పాయింట్లతో అల్లూరి సీతారామరాజు 26వ స్థానంలో ఉన్నాయి.



# బిసీ విద్యార్థుల డైట్ బకాయిలు చెల్లించండి

**రెసిడెన్షియల్ కాలేజీలుగా రెండు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలు**

**అప్‌గ్రేడ్‌సబ్ కమిటీ నివేదిక రాగానే బీసీ రక్షణ చట్టం**

**అవసరమైన మేర మరిన్ని దోభీఘాట్ల నిర్మాణం**

**బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష చేశారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పె÷–టటెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించ లేదని, రూ.18 కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా, ఈ ప్రక్రియ కూడా మార్చి మూడవ వారం నాటికి పూర్తవ్వాలన్నారు. బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్‌పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024 మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛా÷–జ్గ÷స్‌కు సంబంధించి రూ.185.27 కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. అలాగే హాస్టల్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మకూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులుబీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 2014–19 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రానున్న బ్జడెట్ లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. 2014 నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్దిపొందిన వారి సమాచారాన్ని సేకరించాలని, వృత్తి ప్రామాణికంగా రుణాలు తీసుకున్న వారు ప్రస్తుతం ఎంతమంది కొనసాగిస్తున్నారో ఆడిట్ చేయాలని ఆదేశించారు. బీసీలను హత్య చేసిన వారికి శిక్ష పడాలివైసీపీ హయాంలో బీసీలను ఊచకోత కోశారని, వారి హత్యలపైనా విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశం మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని సబ్ కమిటీ నివేదిక రాగానే అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 2014–19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13 కాపు భవనాలను మంజూరు చేసింది. అందులో 5 భవనాల నిర్మాణాలను ప్రారంభించగా, గత ప్రభుత్వం నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసింది. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు వివరించారు. నిర్మాణంలో ఉన్న 42 కాపు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, అధికారులు పాల్గొన్నారు.

# వివరాలు సేకరించడం... రెక్కీతో చోరీ చేయడం

- ఎలక్ట్రానిక్ పరికరాల ఘరానా దొంగల పట్టివేత
- రూ.2.5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు

**విజయవాడ,ఫిబ్రవరి14( వెలుతురు ):**

వాళ్లంతా చూడ్డానికి చిన్న చిన్న పనులు చేసుకునే రోజువారీ కూలీలే అయినా..దేశ వ్యాప్తంగా ఎక్కడ ఎలక్ట్రానిక్ వేర్‌హౌస్‌లు ఉన్నాయో వివరాలు సేకరిస్తారు. ముందుగా రెక్కీ నిర్వహించి.. ఎవరికీ దొరక్కుండా ఉండేందుకు పక్కా ప్లాన్‌తో దోపిడీ చేస్తారు. తాజాగా విజయవాడ నగరంలో సంచలనం రేపిన రూ. 2. 5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాల చోరీ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. విజయవాడ పోలీసులు ఏర్పాటు చేసిన సురక్ష పథకం నిందితులను పట్టించింది. వారి నుంచి రూ. 2. 5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.కేసు వివరాలను విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన డీప్ చంద్ ప్రజాపతి కార్ ట్రావెల్స్ నిర్వహిస్తున్నాడు. అతని స్నేహితులైన సునీల్ కుమార్, జయప్రకాష్‌లు విజయవాడలోని వేర్ హౌసింగ్‌లో ఐఫోన్లు చోరీ చేద్దామని చర్చించారు. ఈనెల 5న చోరీ చేసేందుకు విజయవాడకు చేరుకున్నారు. మొత్తం ఆరుగురు కలిసి దోపిడీ చేసేందుకు స్కెచ్ వేశారు. ముందుగా రెక్కీ నిర్వహించారు. మొదట గోడౌన్ రేకులు కట్ చేశారు. ఆ తర్వాత పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు సీసీ కెమెరా వైరును కట్ చేశారు. దర్జాగా రూ. 2. 5కోట్ల విలువ చేసే సరుకును దోచేశారు. వేర్ హౌస్ యజమాని ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసిన పటమట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా నిందితుల కారును గుర్తించి.. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కారు బిహార్‌లో ఉన్నట్లు గుర్తించి.. అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. బిహార్ పోలీసుల సాయంతో నిందితులను అరెస్ట్ చేశారు. రెండు గంటలు ఆలస్యమైతే నిందితులు సెల్ ఫోన్లను నేపాల్‌లో విక్రయించే వారని సీపీ రాజశేఖర బాబు తెలిపారు. రంజిత్ అనే వ్యక్తి నిందితులకు గోడౌన్ల వివరాలు అందిస్తారని పోలీసులు గుర్తించారు. విజయవాడ సిటీ పరిధిలో సురక్ష పథకంలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటంతో నిందితులను సులువుగా గుర్తించగలిగామని సీపీ తెలిపారు.

# రాజకీయ ముసుగులో నేరస్థుల రాక

- ఎంత ప్రమాదమో గత ఐదేళ్లలో చూశాం
- పార్టీ నేతలతో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**అమరావతి,ఫిబ్రవరి14( వెలుతురు ):**

నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వారు ఇప్పుడు కొత్త దారులు వెతుక్కుంటున్నారన్నారని జగన్‌ను, వైకాపాను ఉద్దేశించి అన్నారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించాలన్నది వారి తాపత్రయమని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు వారు వెనుకాడరని స్పష్టం చేశారు. నా దళితులు.. నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలని వెల్లడించారు. ఆటవిక రాజ్యంలోనే దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరుగుతాయని.. మనది ప్రజాస్వామ్యం, ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సమర్థంగా నడుస్తుందని పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కార్యకర్తల సంక్షేమంపై ప్రధానంగా చర్చించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ మెజారిటీతో ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌లను గెలిపించాలని తెలిపారు. ఈ భేటీలో నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, చింతమనేని ప్రభాకర్, జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో సరూర్ నగర్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్(మత్తు పదారాల) పై అవగాహన కార్యక్రమము

**సరూర్ నగర్ వెలుతురు ఫిబ్రవరి 14:**

పిల్లలు డ్రగ్స్ కు దూరంగా ఉంటే వారి భవిష్యత్తు బాగుపడడంతో పాటు దేశము పురోభివృద్ధి సాధిస్తుందని తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి రమేష్ అన్నారు. శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సరూర్నగర్ నందు విద్యార్థులకు గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల(డ్రగ్స్) నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వాడడంవల్ల కలిగే నష్టాలను డిఎస్పి రమేష్ వివరించారు. చిన్నవయసులో డ్రగ్స్ బారినపడి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యావేత్త మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అన్నట్లు ఉన్నతమైన కలలు కనాలని వాటిని సార్థకం చేసుకోవడానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉన్నతమైన లక్ష్యాల సాధనకు కృషి చేయాలని గొప్ప శాస్త్రవేత్తలుగా, క్రీడాకారులుగా, ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నతోద్యోగాలు సాధించి దేశ సేవ చేయడానికి కృషి చేయాలని, తల్లిదండ్రుల గౌరవం పెంపొందేల మీ ప్రవర్తన ఉండాలని అన్నారు. నార్కోటిక్స్ బ్యూరో ఇన్స్పెక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ చెడు అలవాట్లు ఉన్నవారితో స్నేహం జీవితానికి చేటు చేస్తుందని అలాంటి వారికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలతో కూడిన వీడియోలు పిల్లలకు చూపించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి అరుణాదేవీ, ఎస్.మధుసూదన్, పి శేఖర్ రెడ్డి, భాగ్య, రాణి, సునీత, విజయశ్రీ, యశోధర, వెంకటేష్, నారాయణ, రామచంద్రుడు, భాస్కర్, సత్తయ్య, కవిత, డి రాధ, శోభ , కే ఉమాదేవి, జి పద్మ, బి అరుణ, ఎస్ ఇందిర, ఎం స్వర్ణలత, మరియమ్మ, రోజా, సునీత, కే లలిత, ఏ రాధ తదితరులు పాల్గొన్నారు.














# అమరావతి కోసం బ్రాండ్ అంబాసిడర్లు

- నియమనిబంధనలు విడుదల చేసిన ప్రభుత్వం

**అమరావతి,ఫిబ్రవరి14( వెలుతురు ):**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఎలివేట్ చేయడానికి అవసరమైన బ్రాండ్ అంబాసిడర్లను వివిధ దశల్లో నియమించాలని నిర్ణయించినట్లు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఎస్.సురేష్ కుమార్ వెల్లడించారు. అమరావతి రాజధానికి బ్రాండ్ అంబాసిడర్లను ఎంగేజ్ చేసుకొనేందుకు సంబంధించిన నియమ నిబంధనలను శుక్రవారం ఆయన అమరావతిలో విడుదల చేశారు. అందుకు సంబంధించిన జీవో 107ను జారీ చేశారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. ఏపీ సీఆర్డీయే ఇచ్చిన ప్రపోజల్స్‌ను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. బ్రాండ్ అంబాసిడర్ల నియామకానికి ప్రపంచంలో అత్యధిక ఫోకస్ కలిగి ఉండడంతో పాటు అభివృద్ధి, కొత్తదనం తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని వెల్లడిస్తామన్నారు. బ్రాండ్ అంబాసిడర్లు.. గొప్ప కమిట్‌మెంట్‌తోపాటు రాజధాని ప్రాంతంలో స్థానికులతో కలిసి పని చేయాలని చెప్పారు. అమరావతి బ్రాండ్ అంబాసిడర్లుగా నామినేషన్లను సిఎం చంద్రబాబు నాయుడు, సిఎం కార్యాలయం ద్వారా ఎంపిక జరుగుతోందని వివరించారు. అయితే అమరావతికి అంబాసిడర్‌గా ఎంపికైన వారికి ఏడాది పాటు టర్మ్‌గా నిర్ణయించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా.. ఏపీసీఆర్డీఏ, అమరావతిల ఇమేజ్‌ను పెంచేలా బ్రాండ్ అంబాసిడర్ల పాత్ర ఉండాలని అభిప్రాయపడ్డారు. అలాగే అమరావతిని ప్రపంచ స్థాయి రాజధాని నగరంగా ఫోకస్ చేయడంతోపాటు అమరావతి ప్రాజెక్టు ఏపీ ఆర్థిక, ప్రాంతీయ, పరిపాలనా వృద్ధి ఎలా ఉపయోగపడనుందో వివరించాలన్నారు. అమరావతిని ప్రణాళికా బద్ధమైన నగరంగా స్మార్ట్ సిటీ ప్రిన్సిపల్స్‌కు అనుగుణంగా రూపొందించేలా చేయాలని పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు వచ్చేలా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. కాన్ఫరెన్సుల్లో పాల్గొనడంతోపాటు, సెమినార్లు, వర్క్‌షాప్‌లతో అమరావతి అభివృద్ధికి దోహదపడడమే కాకుండా.. పెట్టుబడుదారులు, స్థానికులతో సైతం మాట్లాడాల్సి ఉంటుందన్నారు. విద్యాసంస్థలు, సాంస్కృతిక సంస్థలు, స్థానిక నాయకులను అమరావతి అభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ప్రోత్సహించడం చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అమరావతి ప్రాజెక్టు పట్ల పూర్తిస్థాయి నమ్మకాన్ని కలిగించాలన్నారు. అమరావతి విషయంలో ప్రకటనలకు విస్తృత ప్రచారం కల్పించడంతోపాటు తప్పుదారి పట్టించే వార్తలను సైతం ఖండించాల్సి ఉంటుందన్నారు. అమరావతి నిర్మాణంలో ప్రగతిని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రచారం కల్పించడం లాంటివి చేయాలన్నారు. సక్సెస్ స్టోరీలతోపాటు అవకాశాలు వంటి వాటిని అమరావతి అభివృద్ధిలో భాగస్వామ్యంగా తెలియ చేయాల్సి ఉందన్నారు. అమరావతి భాగస్వాములకు ఎప్పటికప్పుడు స్పష్టమయిన సమాచారం ఇవ్వడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ప్రైవేటు భాగస్వాములను కలుపుకు పోయేలా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. అలాగే బ్రాండ్ అంబాసిడర్లకు సీఆర్డీఏ అన్ని విధాలా సహకరిస్తుందని వివరించారు.

# క్రీడాంధ్రప్రదేశ్‌గా ఏపి అభివృద్ధి

- క్రీడా స్టేడియాలకు నిధులు ఇవ్వాలి
- రాయచోటిలో క్రీడా స్టేడియంకు నిధులు ఇవ్వండి
- కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయకు మంత్రి రాంప్రసాద్ వినతి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14( వెలుతురు ):**

సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యం లో క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా అడుగులు పడుతున్నాయని డిల్లీ పర్యటనలో రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. కేంద్ర కార్మిక ఉపాధి క్రీడ యువజన సర్వీసుల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి భేటీ అయ్యారు. ఏప్రిల్ నెలలో ఏపిలో పర్యటించనున్న కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ రాష్ట్రంలో ఇ-స్పోర్ట్స్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి మద్దతు కోరినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని నగరాలలో క్రీడ మౌలిక సదుపాయాల నిర్మాణానికి రూ 280.9 కోట్ల రూపాయలు కేటాయించాలని కేంద్రానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి విన్నవించారు. రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి రూ 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు సహకారం అందించాలని మంత్రి ప్రతిపాదన చేశారు. రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరిన మంత్రి, రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణానికి మంత్రి ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా అడుగులు వేస్తున్నామని, ఇప్పటికే అత్యుత్తమ నూతన క్రీడా పాలసీ, క్రీడా యాప్ ఆవిష్కరణ వంటి అంశాలు కూటమి ప్రభుత్వం హయంలో జరిగాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. యువతకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో క్రీడా సముదాయం ఏర్పాటు ద్వారా, 'మల్టీపర్పస్ హాల్, అథ్లెటిక్స్ ట్రాక్, ఫుట్‌బాల్ ఫీల్డ్, స్విమ్మింగ్ పూల్' వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని. ఈ మౌలిక సదుపాయాలు కేవలం క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా, యువత అభివృద్ధి సమాజంతో అనుసంధానం చేస్తూ అవకాశాలను అందిస్తాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా పట్టణాలు/నగరాలలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాలు లేవని, కొన్ని ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్రంలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాల స్థాపన కోసం ప్రతిపాదన బ్జడెట్ ను మంజూరు చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో అన్ని నగరాలలో క్రీడ మౌలిక సదుపాయాల నిర్మాణానికి 280.9 కోట్ల రూపాయల బ్జడెట్ కేటాయించాలని, రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు కు సహకారం అందించాలని, రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటి లో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ఆంధ్రప్రదేశ్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, ఏప్రిల్ నెలలో ఏపీలో పర్యటించనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు సహకారం అందించాలని, రాయచోటిలో రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని ప్రత్యేకంగా కోరారు. దేశంలోనే ఇ-స్పోర్ట్స్‌కు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్‌లో ఇ-స్పోర్ట్స్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుండి సహాయాన్ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు.- రాష్ట్రంలో స్థిరమైన ఇ - స్పోర్ట్స్ వ్యవస్థను నెలకొల్పడానికి రాబోయే నాలుగు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి ?255 కోట్లు ఆర్థిక సహాయం అందించాలని మంత్రి కోరారు. తద్వారా దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ఇ-స్పోర్ట్స్‌కు కేంద్రంగా చేయాలనే లక్ష్యంగా పని చేయడానికి వెసులుబాటు ఉంటుందని తెలిపారు.- క్రీడల జాబితాలో ఇ-స్పోర్ట్స్ చేర్చబడిందని, ఇ స్పోర్ట్స్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలు అందుతున్నాయని తెలిపారు.

# యువతిపై యాసిడ్ దాడి కేసు

- మెరుగైన వైద్యం అదించాలని సిఎం ఆదేశం
- నిందితుడిని కఠినంగా శిక్షించాలని సూచన
- ఇలాంటి ఘటనలు సహించబోమన్న మంత్రులు

**అమరావతి,ఫిబ్రవరి14( వెలుతురు):**

అన్నమయ్య జిల్లాలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. నిందితునిపై కఠిన చర్యలకు ఆదేశించారు. ఘటన వివరాలు తెలుసుకుని తగిన ఆదేశాలు ఇచ్చారు. ఇలాంటి వారిపట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ప్యారంప్లలె గ్రామంలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బాధిత యువతికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు.అలాగే యాసిడ్ దాడి ఘటనపై మంత్రి లోకేష్ స్పందించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించి అండగా నిలుస్తామని తెలిపారు. యాసిడ్ దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని అన్నారు. యాసిడ్ బాధితురాలి తండ్రి జనార్ధన్‌కు మంత్రి లోకేష్ ఫోన్ చేశారు. బాధితురాలి ఆరోగ్యంపై వాకబు చేశారు. 'చెల్లి కోలుకోవడానికి అత్యంత మెరుగైన వైద్యం అందిస్తాం. ఆమెను నా సొంత చెల్లిగా భావించి అండగా నిలుస్తా. యాసిడ్ దాడి ఘటన నన్ను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దాడి చేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షిస్తాం. అలాంటి సైకోలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. అధైర్య పడొద్దు, మీ వెంట నేనున్నాను' అని మంత్రి భరోసా ఇచ్చారు. అక్కడే ఉన్న మంత్రి మండుపల్లి రాంప్రసాద్‌తో కూడా లోకేష్ మాట్లాడారు. గౌతమి కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వైద్యానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి రాంప్రసాద్‌కు మంత్రి లోకేష్ సూచనలు చేశారు. యువతిపై యాసిడ్ దాడి ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ప్యారంప్లలెకు చెందిన బాధితురాలి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. యువతి కుటుంబసభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. యాసిడ్ దాడికి పాల్పడిన ఉన్మాదిని వెంటనే అరెస్టు చేయాలని పోలీసు అధికారులకు హోంమంత్రి అనిత ఆదేశించారు. కాగా..ప్రేమించలేదనే కారణంగా యువతిపై ప్రేమోన్మాది యాసిడ్‌తో దాడికి పాల్పడటం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. బ్యూటిషియన్‌గా చేస్తున్న గౌతమి అనే యువతిపై యాసిడ్‌తో దాడి చేశాడు. ముందుగా యువతికి బలవంతంగా యాసిడ్ తాగించిన ప్రేమోన్మాది.. ఆపై ఆమె మొహంపై యాసిడ్ పోశాడు. తీవ్రంగా గాయపడిన యువతిని మదనపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో బెంగూరుకు తరలిస్తున్నారు. యువతిపై యాసిడ్ దాడి చేసిన యువకుడు ప్రీప్లాన్డ్‌గా పురుగులు మందు తాగి మదనపల్లి ఆస్పత్రికిలో చేరాడు. దీంతో నిందితుడు తప్పించుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.



# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై కీలక నిర్ణయం

- విద్యాశాఖకు సీఎం ఆదేశాలు




**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు ):**

యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతీ నియోజకవర్గంలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ స్థలాల సేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంద నియోజవర్గాల్లో నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నియోజకవర్గాల్లో స్థలాల కేటాయింపుల్లో పూర్తయిన వాటికి అనుమతులకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని సూచించారు. కలెక్టర్లు ఫీల్డ్ విజిట్ చేసి వీలైనంత త్వరగా స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి స్థలాల గుర్తింపు ప్రక్రియకు సంబంధించి వారం రోజుల్లో రిపోర్ట్ అందించాలని చెప్పారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక వసతులతో వందశాతం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ఆ స్థాయి ప్రమాణాలతో సరైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ప్లే గ్రౌండ్, అకాడమిక్ బ్లాక్, ఇతర సౌకర్యాలను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముగిసిన స్పష్టం చేశారు.

# కోళ్ల దుఖాణాల్లో ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

- తనిఖీల్లో నాణ్యతలేని చికెన్ గుర్తింపు..
- 500 క్వింటాళ్లకు పైగా కుళ్లిన చికెన్ సీజ్



**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు ):**

బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపిస్తోండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. నాణ్యతగా లేని చికెన్ అమ్మకాలు చేస్తున్న వ్యాపారులపై కొరడా ఝుళిపించారు.. పలుమార్లు హెచ్చరించినప్పటికీ వ్యాపారుల ధోరణి మారకపోవడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. రసూల్‌పురలోని అన్నానగర్‌లో చికెన్ షాపుల్లో అధికారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలు చికెన్ షాపుల్లో కుళ్లిన చికెన్ భారీగా బయటపడింది. సుమారుగా 500 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను అధికారులు సీజ్ చేశారు. కుళ్లిన చికెన్ భారీగా బయటపడటం చూసి షాకుకు గురయ్యారు. ఇది వివిధ సెంటర్లకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కనుక్కోన్నారు. వైన్ షాపులు, బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు తక్కువ ధరలకు అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు. మూడు నెలల పాటు కెమికల్స్ కలిపి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచుతున్నట్లు వెల్లడించారు. చికెన్ పాడవకుండా ప్రమాదకరమైన ఫార్మలిన్ కలుపుతున్నట్లు నిర్ధారించారు. బర్డ్ ఫ్లూ వైరస్ కంటే ప్రమాదకరమైన కెమికల్స్ కలుస్తున్నాయంటూ అధికారులు గుర్తించారు. గతంలో ఇదే షాపుల్లో భారీగా కుళ్లిన చికెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టికున్నారు. చికెన్ షాపుల లైసెన్సు రద్దు చేశారు. వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కేసు నమోదు చేశారు. కుళ్లిన చికెన్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు. బర్డ్ ఫ్లూ వైరస్ సహజంగా జంతువులు, పక్షుల నుంచి మనుషులకు సోకుతుంది. అధికంగా కోళ్ల నుంచి వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి బర్డ్ ఫ్లూ బారినపడ్డ జంతువులు, పక్షులకు దగ్గరగా ఎక్కువసేపు ఉన్నా కూడా బర్డ్ ఫ్లూ వస్తుంది. ఈ వ్యాధి సోకిన కోళ్లను తిన్నా మనుషులకు వ్యాపించే అవకాశాలున్నాయి. చికెన్‌ను బాగా శుభ్రం చేసి ఉడికించడం ద్వారా అందులోని వైరస్ చనిపోతుంది. ఉడికీ ఉడకని చికెన్ తినడం వల్ల ఇది మనుషులకు వ్యాపించే ప్రమాదం ఉంది. అందుకే ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాప్తి ఎక్కువగా ఉండటంతో చికెన్ తినకపోవడమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# వంటమనిషితో అసభ్య ప్రవర్తన

- స్తంభానికి కట్టేసి చితకబాదిన గ్రామస్థులు

**ఒంగోలు,ఫిబ్రవరి14( వెలుతురు ):**

వంట మనిషితో అసభ్యంగా ప్రవర్తించి, ఆమెపై చెప్పుతో దాడి చేసిన ఓ ఉపాధ్యాయుడికి శాస్తి చెప్పారు. అదే గ్రామానికి చెందిన కొందరు పట్టుకుని దేహశుద్ధి చేశారు. విద్యుత్ స్తంభానికి కట్టేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పడమర నాయుడుపాలెం పంచాయతీలోని వీవై కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేముల వెంకట రవికుమార్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. అదే పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా చెప్పుతో కొట్టాడు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ పెద్దలు ఉపాధ్యాయుడిని నిలదీయగా.. 'మీరేంటి నాకు చెప్పేది..' అంటూ వారిపై ఎదురుదాడికి దిగాడు. రవికుమార్ ఎంతకూ వినకపోవడంతో స్థానికులు విద్యుత్ స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఉపాధ్యాయుడిని పీఎస్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి నాయక్ పాఠశాలకు వెళ్లి ఘటనపై ఆరా తీశారు. ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.

# ట్రంప్ రెసీప్రోకల్ ప్రకటనతో ఒడిదుడుకులు

- భారీ నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు

**ముంబై,ఫిబ్రవరి14( వెలుతురు ):**




దేశీయ స్టాక్ మార్కెట్ ఈ వారమంతా భారీ నష్టాలను చవిచూసింది. లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు.. దానికి తోడుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన మార్కెట్‌ను తీవ్రంగా దెబ్బకొట్టింది. మొత్తంగా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. భారత్ సహా ఇతర దేశాలపై రెసీప్రోకల్ టారిఫ్‌లను విధిస్తాననే నిర్ణయాన్ని ట్రంప్ సమర్థించుకోవడం మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో దాదాపు 700 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ సైతం 22,774.85 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో రెండు బెంచ్ మార్క్ సూచీలు కోలుకున్నాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. సెన్సెక్స్ ఉదయం 76,388.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,138.97 ) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 75,439.64 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 199 పాయింట్ల నష్టంతో 75,939.21 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 102.15 పాయింట్ల నష్టంతో 22,929.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు బలపడి 86.84 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. నెస్లే ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 75.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు మరింత పెరిగి 2960 డాలర్ల వద్ద గరిష్ఠ స్థాయికి చేరింది. 3 వేల డాలర్ల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. భారత్ మిత్ర దేశమైనా పరస్పర పన్నుల విషయంలో వెనక్కి తగ్గబోనని ట్రంప్ సున్నితంగా తేల్చి చెప్పారు. భారత్ సహా ఇతర దేశాలపై పరస్పర పన్నులు తప్పవని ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్లపై గట్టి ప్రభావమే చూపాయి. అటు విదేశీ సంస్థాగత మదుపర్లు విక్రయాలు కొనసాగుతుండడం మార్కెట్ల పతనానికి కారణమవుతున్నాయి. డాలర్ విలువ, అమెరికా బాండ్ రాబడులు తగ్గితేనే ఈ విక్రయాలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రధాన కంపెనీలు సైతం మూడో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను ప్రకటించకలేకపోవడం మార్కెట్ల నష్టాలకు మరో కారణంగా నిపుణులు భావిస్తున్నారు. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. తాజాగా ప్రధాని మోడీ పర్యటన తర్వాత కూడా ట్రంప్ ఆలోచనలో మార్పు కనిపించలేదు. టారిఫ్‌లు తగ్గించే ప్రసక్తేలేదని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో శుక్రవారం ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు.. చివరి దాకా రెడ్‌లోనే కొనసాగాయి. ఇక ముగింపులో సెన్సెక్స్ 199 పాయింట్లు నష్టపోయి 75, 939 దగ్గర ముగియగా.. నిఫ్టీ 102 పాయింట్లు నష్టపోయి 22, 929 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 86.83 దగ్గర ముగిసింది.నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, సన్ ఫార్మా, ట్రెంట్ అత్యధికంగా నష్టపోగా బ్రిటానియా ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, టీసీఎస్ లాభపడ్డాయి. మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2 శాతానికి పైగా క్షీణించగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3 శాతానికి పైగా క్షీణించింది. మీడియా, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, ఫార్మా, పీఎస్‌యు బ్యాంక్, రియాల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎనర్జీ 1-3 శాతం క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి.

# చేసిన తప్పులకు శిక్ష అనుభవిచాల్సిందే

- వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌పై మంత్రుల వ్యాఖ్య

**అమరావతి,ఫిబ్రవరి14( వెలుతురు ):**



చట్టం తనపని తాను చేసుకుపోతుందంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌పై మంత్రి సవిత,హోంమంత్రి అనితలు స్పందించారు. ఎవరు చేసిన తప్పులకు వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. టీడీపీ పార్టీ ఆఫీసుపై దాడి చేయడం, కేసుపెట్టిన వారిని బెదిరించడం వంటి చర్యలు దారుణం అని మండిపడ్డారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో నందమూరి తారక రామారావు కూతురు, అప్పటి మాజీ ముఖ్యమంత్రి భార్యను ఘోరంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ట్రస్టు ద్వారా ఎంతో మందికి విద్యాదానం చేస్తూ, ఉపాధి చూపుతూ, వైద్యం అందిస్తూన్న భువనమ్మను నానా మాటలు అన్నారని ఫైర్ అయ్యారు. ఎక్కడయినా కరవు వస్తే చాలు ముందుండి ఆదుకునే భువనమ్మను అసెంబ్లీ సాక్షిగా అసభ్యకరంగా మాట్లాడారని, రాజకీయ భవిష్యత్తు ఇచ్చారనే కనీస కృతజ్ఞత లేకుండా, అలాంటి వారి కుటుంభంలోని మహిళలను వంశీ ఎంతో అవమానించారని, టీవీ చూస్తుంటే వారి అరాచకాలు ఇప్పుడు ఒక్కోక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విషయాలు కూడా బయటపడతాయన్నారు. అసెంబ్లీలో నాటి సీఎం పైసాచిక ఆనందం పోందారని, మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని.. దీనికి మన పురాణాలే సాక్ష్యం అని చెప్పుకొచ్చారు. చెల్లిని, తల్లిని ఎన్నికల్లో వాడుకోని వదిలేసాడు, బాబాయికి గొడ్డలి వేటు వేశారని కామెంట్స్ చేశారు. అమరావతి మహళలకు సైతం నాడు అన్యాయం చేశారన్నారు. వంశీ అరెస్ట్ విషయంలో కర్మ సిద్ధాంతం కనిపిస్తోందన్నారు హోం మంత్రి వంగలపూడి అనిత. వంశీ అరెస్ట్ అక్రమం అంటూ వైసీపీ నేతలు ఆందోళన చేస్తున్నారని, అయితే వంశీ అరెస్ట్ సక్రమమేని కామెంట్స్ చేశారు. అందుకు అన్ని ఆధారాలు ఉన్నాయని వివరించారు. అన్ని ఆధారాలు ఉన్నాకే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. కాగా, మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఎస్ఓ బ్యాగ్ మిస్ అవ్వడం దురదృష్టకరమని, నిర్లక్ష్యం వల్లనే బ్యాగ్ పోయిందని అన్నారు. అయినప్పటికీ ఈ అంశంపై ఎంక్వైయిరీ జరుగుతుందని స్పష్టం చేశారు. బ్జడెట్‌కు సంబంధించి కేటాయింపు లపై ఆర్ధిక శాఖకు నివేదికను ఇచ్చామని, పోలిస్ శాఖలో వివిధ కేటాయింపు లపై ఆర్ధిక మంత్రితో చర్చ జరిగిందని, ఇలాంటి మీటింగ్ లు గత ప్రభుత్వంలో ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు.

# ఎవరిపైనా ప్రభుత్వానికి కక్షసాధింపు లేదు

- మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి



**ఒంగోలు,ఫిబ్రవరి14( వెలుతురు ):**

కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులు, కక్ష సాధింపులకు పాల్పడటం లేదని మంత్రి బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. ఒంగోలు కలెక్టరేట్ ఎదుట మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకల్లో మంత్రి బాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ... విచారణలో నిజమని నిర్ధారణ అయితేనే అరెస్టులు చేస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా వైసీపీ నేత వల్లభనేని వంశీ దుశ్చర్యల గురించి మాట్లాడామని చెప్పుకొచ్చారు. పార్టీ కార్యాలయాలను కూడా వంశీ, వైసీపీ నేతలు తగులబెట్టారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వ్యక్తిని కూడా కిడ్నాప్ చేసి తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించారని మండిపడ్డారు. హామీలు ఇచ్చిన మేరకు ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా నాయకుల పరిస్థితి మారలేదని అన్నారు. రేపు కందుకూరులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని మంత్రి బాలవీరాంజనేయస్వామి తెలిపారు.

# వంశీ చరిత్ర మొత్తం అరాచకమే

- మాజీమంత్రి జవహర్ విమర్శలు




**అమరావతి,ఫిబ్రవరి14( వెలుతురు ):**

వైసీపీ నేత వల్లభనేని వంశీ చరిత్ర మొత్తం అరాచకమయమని మాజీమంత్రి జవహర్ ఆరోపించారు. గన్నవరం పార్టీ కార్యాలయం దాడి ఘటనలో 71వ నిందితుడిగా ఉన్న వంశీ తానంతట తానే వచ్చి కిడ్నాప్ కేసులో ఏ1గా ఇరుక్కున్నారని అన్నారు. కేవలం తాడేపల్లి ప్యాలెస్ పెద్ద సైకో జగన్‌ను సంతృప్తి పరిచేందుకు ఇష్టానుసారం విధ్వంసం సృష్టించారని అన్నారు. కేసు నుంచి తప్పించుకునేందుకు ఎస్సీ యువకుడు సత్యవర్ధన్‌ను బలిపశువును చేద్దామని చూసి అడ్డంగా దొరికాడని అన్నారు. తన అహంకార ప్రదర్శనకు ఎస్సీ యువకుడిని తక్కువ చులకన చేయాలనుకున్నారని చెప్పారు. వంశీ లాంటి దుర్మార్గులను సంఘ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. వంశీ లాంటి వారు జైల్లో ఉంటేనే సమాజానికి మంచిదని జవహర్ తెలిపారు.

# కొత్త సిఇసి నియామకం కోసం కసరత్తు


**న్యూఢిల్లీన్యూఢిల్లీ,ఫిబ్రవరి14( వెలుతురు ):**

ప్రస్తుత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఈ నెల 18వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో సెలక్షన్ కమిటీ సమావేశమై కొత్త సిఇసిని ఖరారు చేయనుంది. ప్రధాని నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల సెలక్షన్ కమిటీలో ప్రధాని మోడీతోపాటు కేంద్ర న్యాయ శాఖా మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ కొత్త సిఇసి పేరును ఖరారు చేయనుంది.

cinema

# వాలెంటైన్స్ డే మీకోసం కాదు... కేవలం వాళ్లకోసమే...

## వాలెంటెన్స్‌డేకు సరికొత్త అర్థం చెప్పిన ఉపాసన



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరంలేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఏదోక పోస్ట్ చేస్తుంటారు. అలాగే అప్పుడప్పుడు చరణ్, క్లింకారకు సంబంధించిన ఫోటోస్, మూవీ అప్డేట్స్ పై షేర్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటారు. తాజాగా ప్రేమికుల దినోత్సవం సందర్భంగా మెగా కోడలు ఉపాసన ఆసక్తికర పోస్ట్ చేసింది. వాలెంటైన్స్ డేకు సరికొత్త అర్థం చెబుతూ ఉపాసన షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతుంది. ఫిబ్రవరి 14న కేవలం కొందరి కోసమే అంటూ ఫన్నీగా పోస్ట్ చేసింది. ఇది చూసిన నెటిజన్స్ ఫన్నీగా రియాక్ట్ అవుతున్నారు. ఇంతకీ ఉపాసన ఏం పోస్ట్ చేసిందో తెలుసా.. ? ప్రస్తుతం ఉపాసన కొణిదెల చేసిన పోస్ట్ నవ్వులు పూయిస్తుంది. "వాలెంటైన్స్ డే అనేది 22 ఏళ్లు. అంతకంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయిలకు సంబంధించినది. మీరు అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారు అయితే.. ఆంటీ దయచేసి ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే కోసం ఎదురుచూడండి" అంటూ పోస్ట్ చేశారు ఉపాసన. ఆమె పోస్టుకు స్మైలీ ఎమోజీలను సైతం జత చేయడంతో నెట్టింట వైరలవుతుంది. ఉపాసన పోస్ట్ పై నెటిజన్స్ క్రేజీగా రియాక్ట్ అవుతున్నారు. ఇక చరణ్ సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే సంక్రాంతి కానుకగా గేమ్ ఛేంజర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చాడు. డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ పొలిటికల్ యాక్షన్ చిత్రంలో కియారా అద్వానీ, అంజలి, ప్రకాష్ రాజ్, శ్రీకాంత్ కీలకపాత్రలు పోషించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా మిక్స్ టాక్ అందుకుంది. ప్రస్తుతం చరణ్ డైరెక్టర్ బుచ్చిబాబు సరన దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు.

# కొన్ని కండీషన్స్ ఎంతో కోల్పోయా


## - మృనాల్‌ఠాగూర్

మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుని ఇండస్ట్రీలోనే సెన్సేషన్ అయ్యింది. అయితే కెరీర్ తొలినాళ్లల్లో తన తల్లిదండ్రులు పెట్టిన కండిషన్ వల్ల ఎన్నో సినిమా ఆఫర్స్ కోల్పోయానని తెలిపింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా? హీరోయిన్ మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. 2022లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమాతో పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో నటించింది. కాలేజీ రోజుల్లోనే మరాఠీ సీరియల్లో నటించింది మృణాల్. ఆ తర్వాత హిందీలో మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఆ తర్వాత హలో నందన్ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. రాహుల్ జాదవ్ దర్శకత్వం వహించిన మరాఠీ భాషా చిత్రంలో ఆమె కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ సినిమా తర్వాత మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఈ క్రమంలోనే కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో ఆఫర్స్ కోల్పోయిందట. గతంలో ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. తాను ఎన్నో హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. కెరీర్ తొలినాళ్లల్లో తాను రొమాంటిక్ సీన్లలో నటించనని తన తల్లిదండ్రులు షరతు పెట్టారని.. దీంతో తాను చాలా హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. నటి కావాలనే తన కల చెదిరిపోతుందనే భయంతో ఆమె తన తల్లిదండ్రులతో మాట్లాడి.. రొమాంటిక్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం మృణాల్ పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హెూనా హై, సర్దార్ సన్ 2, తుమ్ హై తో , డకోయిట్: ఎ లవ్ స్టోరీ వంటి చిత్రాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె 'డగోయిట్: ఎ లవ్ స్టోరీ' చిత్రంలో యాక్షన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మొదట్లో ఈ సినిమాలో నటి శ్రుతి హాసన్ నటించాల్సి ఉంది. కానీ కొన్ని సమస్యల కారణంగా ఆమె ఆ ప్రాజెక్ట్ నుండి తప్పుకుంది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను నూతన దర్శకుడు షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు.



# యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా బ్యూటీ పోస్టర్

ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం వంటి హిట్ చిత్రాల్లో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్న అంకిత్ కొయ్య ఇందులో హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్యూటీ'. 'త్రిబాణదారి బార్బరిక్' అంటూ ఓ మైథలాజికల్ థ్రిల్లర్ మూవీతో వానరా సెల్యూలాయిడ్ ఆడియెన్స్‌ను మెప్పించేందుకు ఈ చిత్రంతో రెడీ అవుతోంది. వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'బ్యూటీ' చిత్రానికి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ వర్ధన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కె ఆర్ బన్సాల్ నిర్మించారు. నీలఖి హీరోయిన్ గా నటించారు. తాజాగా 'బ్యూటీ' అనే టైటిల్‌ను ప్రకటించడంతోపాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. మోషన్ పోస్టర్‌లో చూపించిన బీచ్, రోడ్డు, ఇళ్లు..ఆ తరువాత చివర్లో హీరో హీరోయిన్లను రొమాంటిక్‌గా చూపిస్తూ టైటిల్‌ను చూపించిన తీరు అద్భుతంగా ఉంది. యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా ఉంది పోస్టర్. నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా శ్రీ సాయి కుమార్ దారా పని చేస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.




# హీరోయిన్ సంధ్య ఇలా మారిపోయిందా..?

వాలెంటైన్స్ డే.. ఈ సందర్భంగా థియేటర్లలో ఒకప్పటి ప్రేమకథలు చిత్రాలు మరోసారి సందడి చేస్తున్నాయి. అలాగే సినీప్రియుల మదిలో నిలిచిన అద్భుతమైన లవ్ స్టోరీ చిత్రాల్లో ప్రేమిస్తే ఒకటి. 2004లో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం. నిజ జీవితం ఆధారంగా తెరకెక్కించిన ఈ ప్రేమకథ అప్పట్లో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా కథ ప్రతి ఒక్కరిని హత్తుకుంది. అలాగే ఈ చిత్రంలోని సాంగ్స్ ఇప్పటికీ ఎక్కడో ఒకచోట వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఈ సినిమా లవ్ ఫెయిల్యూర్ కుర్రాళ్లకు ఎక్కువగా కనెక్ట్ అయ్యింది. ఈ చిత్రంలో కోలీవుడ్ హీరో భరత్, సంధ్య హీరోహీరోయిన్లుగా నటించి మెప్పించారు. వీరిద్దరి యాక్టింగ్ ప్రేక్షకులను కన్నీళ్లు పెట్టించింది. ఇక ఈ సినిమాతోనే వెండితెరకు కథానాయికగా పరిచయమయ్యింది సంధ్య. మొదటి సినిమాతోనే తెలుగులో ఆమెకు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ తర్వాత సౌత్ ఇండస్ట్రీలో ఆమెకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ప్రేమిస్తే సినిమాతో వచ్చిన స్టార్ డమ్ ఆ తర్వాత కాపాడుకోలేకపోయింది సంధ్య. హీరోయిన్ గానే కాకుండా సహాయ నటిగా కనిపించింది.



తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో కీలకపాత్రలు పోషించింది. పవ్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన అన్నవరం సినిమాలో పవన్ చెల్లిగా కనిపించింది. అందం, అభినయంతో వెండితెరపై సందడి చేసిన సంధ్యకు అనుకున్నంతగా అవకాశాలు మాత్రం రాలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకే ఆమె సినిమాలకు దూరమయ్యింది. 2015లో చెన్నైకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అర్జున్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరిద్దరి వివాహం గురువాయూర్ ఆలయంలో జరిగింది. వీరికి ఒక పాప జన్మించింది. ప్రస్తుతం సంధ్య తన ఫ్యామిలీ తో లైఫ్ ఎంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం సంధ్య లేటెస్ట్ ఫోటోస్ నెట్టింట వైరలవుతుండగా.. అందులో సంధ్య లుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు నెటిజన్స్.

# ఆకట్టుకుంటున్న హరిహరవిరమల్లు పోస్టర్

హరి హర వీరమల్లు నుంచి వాలెంటైన్స్ డే సందర్భంగా ఓ కూల్ పోస్టర్‌ను వదిలారు. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ ఈ పోస్టర్‌లో ఎంతో చూడముచ్చటగా కనిపిస్తున్నారు. ఈ ఇద్దరికి మంచి రొమాంటిక్ సాంగ్ కూడా ఉన్నట్టుగా కనిపిస్తోంది. కొల్లగొట్టినాదిరో అంటూ సాగే రెండో పాటను ఫిబ్రవరి 24న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఈ రెండో పాటకు సంబంధించిన అప్డేట్ ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. మాట వినాలి అంటూ వదిలిన ఫస్ట్ సింగిల్‌కు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు ఆలస్యం అవుతూనే వస్తోంది. మార్చి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తారని యూనిట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. మధ్యలో ఈ మూవీని వాయిదా వేస్తారని అన్నారు. రెండు పార్టులుగా సినిమాను విడగొట్టిన సంగతి తెలిసిందే. మొదటి పార్టుని చాలా వరకు క్రిష్ కంప్లీట్ చేశాడు. కానీ ఇప్పుడు ఈ ప్యాచ్ వర్క్‌లు మిగతా పనుల్ని ఏఎం రత్నం కొడుకు జ్యోతి కృష్ణ కంప్లీట్ చేస్తున్నాడు. హరి హర వీరమల్లు రెండో పార్ట్ మొత్తాన్ని కూడా జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తాడు. అసలు ఈ మొదటి పార్ట్ షూటింగ్ ఎప్పుడు ఫినిష్ అవుతుందా? అని అంతా ఎదురుచూస్తున్నారు. చెప్పిన టైంకి సినిమాను డెలివరీ చేస్తారా? అనే అనుమానం అందరిలోనూ ఉంది.




# ప్రేమికుల రోజు సందర్భంగా ఇన్‌స్టాలో ఫొటోలు షేర్ చేసిన ఆ ముగ్గురు హీరోయిన్లు

## ఫొటో అందాలతో ఉక్కిరిబిక్కిరవుతున్న నెటిజన్లు



హీరోయిన్, ఒక్కో భామ ఒక్కో స్టైల్లో అందాలను ప్రదర్శిస్తుంటుంది. కొందరు బుల్లి బట్టలు వేసుకుని అందాలను ప్రదర్శిస్తుంటారు.. మరి కొందరు ట్రెడిషనల్ వేర్‌లో మైండ్ బ్లాక్ చేస్తుంటారు. ఒంపు సొంపులు కనిపించేలా మరి కొంత మంది ఎక్స్ పోజింగ్ చేస్తుంటారు. ఇక ఇన్ స్టాలో ప్రస్తుతం భామలు వదిలిన ఫోటోలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. వాలెంటైన్స్ డే స్పెషల్ అన్నట్టుగా ఒక్కొక్కరు ఒక్కోలా కనువిందు చేస్తున్నారు. ప్రభాస్ ఫౌజీతో పాన్ వరల్డ్‌గా ఫేమస్ కాబోతోంది ఇమాన్వీ. ఇప్పటికే ఈ మూవీ సెట్‌లో ఈ భామ సందడి చేసింది. ప్రభాస్ పెట్టిన ఫుడ్‌ను కూడా టేస్ట్ చేసింది. అన్ని రకాల వంటల్ని చూసి ఇమాన్వీ మైండ్ తిరిగిపోయి ఉంటుంది. ఇక ఈ భామ ఇప్పుడు క్యూట్‌గా పోజులు పెట్టి అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఇక వితిక అయితే పదేళ్లు వెనక్కి వెళ్లింది. పడ్డానండి ప్రేమలో సినిమా టైంలోని ఫోటోలను షేర్ చేసింది. వరుణ్ సందేశ్‌తో చేసిన ఈ సినిమాతోనే వీరి ప్రయాణం మొదలైందన్న సంగతి తెలిసిందే. ఇక తమ పరిచయానికి పదేళ్లు అన్నట్టుగా వితిక ఇలా పాత ఫోటోల్ని వదిలింది. ఈ పదేళ్లలో వీరిద్దరూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా స్రవంతి చొక్కారపు.. కుర్రాళ్లు చొక్కాలు చించుకునేట్టుగా చేసింది. తన ఎద అందాలను చూపించీ చూపించకుండా.. వదిలిన ఫోటోలతో ఇన్ స్టాలో అగ్గి రాజేసినట్టు అయింది. స్రవంతి దెబ్బకు నెటిజన్లు అంతా నోరెళ్లబెట్టేస్తున్నారు. అమ్మో.. అంటూ ఆ అందాల ఆరబోతని చూసి కామెంట్లు పెడుతున్నారు. సోషల్ మీడియాలో బ్యూటీలు ఇలా అందాలను ప్రదర్శిస్తూనే ఫాలోయింగ్‌ను పెంచుకుంటారు. ఇక వాలెంటైన్స్ డే అంటూ కొందరు భామలు మరింతగా కుర్రాళ్లను కవ్విస్తున్నారు. అషూ, ఆండ్రియా వంటి వారు కూడా రకరకాల ఫోటోలను వదులుతూ నెట్టింట్లో నానా హంగామా చేస్తున్నారు. నిరుపమ్ పరిటాల అయితే ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్నాడు.

# ఆ హీరోతోనే మోహన్‌బాబు బయోపిక్ తీస్తా : మంచు విష్ణు

తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడు మంచు మోహన్ బాబుకి ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. హీరోగా, విలన్ గా, కామెడీ విలన్ గా, కమెడియన్ గా, క్యారక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో విభిన్నమైన పాత్రల్లో సినీ అభిమానులను అలరించారు. 565కి పైగా చిత్రాల్లో తన విలక్షమైన నటనతో, డైలాగ్ డెలివరీతో మెప్పించారు. అందుకే ఫ్యాన్స్ ఆయన్ను 'డైలాగ్ కింగ్' అని, 'కలెక్షన్ కింగ్' అని పిలుచుకుంటున్నారు. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ రాణించారు. సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్ళ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోహన్ బాబు బయోపిక్ తీయాలని ఆయన పెద్ద కొడుకు మంచు విష్ణు ఆశ పడుతున్నారు. 'కన్నప్ప' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా మంచు విష్ణు తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన తండ్రి మోహన్ బాబు బయోపిక్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇప్పటికిప్పుడు తన తండ్రి బయోపిక్ తీయాలనే ఆలోచన లేదని, కానీ భవిష్యత్ లో తీసే అవకాశం ఉందని తెలిపారు. కానీ అందులో తాను హీరోగా నటించనని, ఎందుకంటే తన తండ్రి పాత్రకి పూర్తి స్థాయిలో న్యాయం చేయలేనని అన్నారు. మోహన్ బాబు బయోపిక్ తీస్తే మాత్రం కచ్చితంగా తమిళ హీరో సూర్యతో తీస్తానని మంచు విష్ణు చెప్పారు. తన బ్యానర్ లో సొంత నిర్మాణంలో ఆ బయోపిక్ రూపొందిస్తానని పేర్కొన్నారు. ఇక హీరో సూర్యతోనూ మంచు ఫ్యామిలీకి సత్సంబంధాలు ఉన్నాయి. గతంలో సూర్య హెూమ్ బ్యానర్ లో తెరకెక్కిన 'ఆకాశం నీ హద్దురా' సినిమాలో మోహన్ బాబు కీలక పాత్ర పోషించారు. ఆ సమయంలో ఇరువురు చాలా సార్లు కలుసుకున్నారు. సూర్య సైతం మోహన్ బాబు అంటే తనకు చాలా గౌరవం ఉందని పలు సందర్భాల్లో అన్నారు. మరి ఫ్యూచర్ లో మోహన్ బాబు బయోపిక్ తీయాలని అనుకుంటే, సూర్య లీడ్ రోల్ లో నటిచడానికి అంగీకరిస్తారేమో చూడాలి.

## మతిస్తిమితం కోల్పోయిన కెటిఆర్

- అభివృద్ధిని చూసి ఓర్వలేక తరచూ విమర్శలు
- జూదాలకు నిలయంగా తెలంగాణను మార్చారు
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విమర్శలు



**నిజామాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు ):**

కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేటీఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే సిరిసిల్లలో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డిని రాజీనామా చేయాలనడం హాస్యాస్పదమన్నారు. సోషల్ మీడియా, పింక్ మీడియాను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఎవరేం చేసినా మళ్లీ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వం ఎలా నడస్తుందో చూస్తానని కెటిఆర్ అనడం సరైనది కాదు సూచించారు. ప్రభుత్వాన్ని ఎలా నడపాలో తమకు తెలుసన్నారు. 60 వేల కోట్లు ఉన్న అప్పులను 6 లక్షల కోట్లకు తీసుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సమాజాన్ని మద్యానికి బానిసలుగా చేశారని చెప్పారు.తెలంగాణను క్యాసినో హబ్‌గా కెటిఆర్ మార్చారని ఆరోపించారు. ఆధునిక హంగులతో విదేశాల్లో ఆడే క్యాసినో, జూదాలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫాంహౌస్‌లో జరగడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. కెటిఆర్ బావమరిది ఇంట్లో ఓ పార్టీలో కొకైన్ పట్టుబడిందని ఆయన గుర్తు చేశారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్‌లో జరుగుతున్న అక్రమాలకు ముమ్మాటికీ బాధ్యుడు కెటిఆర్ అని ఆయన ఆరోపించారు. దొంగలకు లీజుకు ఇస్తే వాళ్ళు దొంగలే అవుతారన్నారు. ఇక పోలీసుల అండర్ కవర్ ఆపరేషన్‌లో భాగంగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్ గుట్టు బయట పడిందన్నారు. కెసిఆర్ కుటుంబంలో నలుగురు వాళ్ల కోసం మాత్రమే పోరాటం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బిఆర్ఎస్ హయంలో ఇచ్చిన పర్మిషన్‌తో రెండేళ్ల నుంచి ఈ పందెలు జరుగుతున్నాయన్నారు. పది మంది ఎమ్మెల్యేలు ఎందుకో పార్టీ ఫిరాయించారో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలన్నారు. హీరో కావడానికి కెటిఆర్ జీరో పనులు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

## మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఊరట

- షరతులతో కూడిన బెయిల్ మంజూరు

**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు ):**



సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచికత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు ఏ2 నిందితుడు ప్రణీత్‌రావు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 11న ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈరోజుకు వాయిదా వేస్తూ జడ్జీ రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గత విచారణలో భాగంగా ఈ కేసులో అరెస్ట్ అయిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారని.. ప్రణీత్ రావు ఒక్కరే జైలులో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. ఇదే కేసులో ఉన్న భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావుకు జగన్ 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. అలాగే ఏఎస్పీ తిరుపతన్నకు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో ఈరోజు సాయంత్రం లేదా రేపు ఉదయం ప్రణీత్ రావు బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## పార్టీ మారిన వారు ఇప్పుడు బాధపడుతున్నారు

- తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు ):**

బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరిన వారి పరిస్థితి దారుణంగా ఉందని, వారు ఎందుకు మారామని ఇప్పుడు బాధపడుతున్నారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అప్పటి పరిస్థితులను బట్టి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారని చెప్పారు. ప్రస్తుతం బీఆర్ఎస్ కేడర్ చాలా హుషారుగా ఉందని చెప్పుకొచ్చారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. కులగణన సర్వే చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. కుట్ర పూరితంగా కులగణన సర్వే చేశారని ఆరోపించారు. హైదరాబాద్‌తో సహా.. గ్రామాల్లో కూడా సర్వే సక్రమంగా జరుగలేదని చెప్పుకొచ్చారు. 60లక్షల మంది ఎక్కడకు పోయారో రేవంత్ ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన లెక్కలు చూస్తే కూడా...మిగితా వాళ్లు ఎక్కడకు పోయారనేది క్లారిటీ లేదని అన్నారు. కులగణనపై చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తీర్మానం చేసి కేంద్రానికి పంపితే లాభం లేదని అన్నారు. జనాభా ప్రాతిపదికన ఫైనాన్స్ కమిషన్ నుంచి కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తుందని తెలిపారు. 57శాతం బీసీ జనాభా ఉంటుందని.. ముస్లింల లెక్క తేలకుండా హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలకు పోవద్దని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని.. కానీ తమ మీద పడి ఏడవడం ఏంటి..? అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

# నేడు సంత్ సేవాలాల్ జయంతి

- గిరిజనుల ఆరాధ్యంగా వెలుగొందిన మహానుభావుడు

**అనంతపురం,ఫిబ్రవరి14(వెలుతురు):**



భారతగడ్డపై పలు సందర్భాల్లో కారణ జన్ములు అనేకులు జన్మించారు. అలాంటి వారిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఒకరు. సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా నిలిచాడు. 1739 ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో భీమా నాయక్, ధర్మిణి భాయి దంపతులకు జన్మించాడు. చిన్నతనం నుంచే ఆయనలో సేవాగుణం ఉండేది. ఆవులు కాయడానికి వెళ్ళేటప్పుడు తల్లి కట్టియిచ్చిన సద్దిని తాను తినకుండా ఆకలితో ఉన్నవాళ్లకు పెట్టేసేవాడు. తాను బంకమట్టితో రొట్టెలు చేసుకొని తినేవాడు. ఈ వింత ప్రవర్తన తల్లిదండ్రులకు, తండాలోని జనాలకు ఆశ్చర్యం కలిగించేది. జాతర్ల సమయంలో జంతుబలిని ఒప్పుకునేవాడు కాదు. 'ఒకవేళ అమ్మవారికి బలి ఇష్టమైతే నేనే బలై పోతాను' అని సేవాలాల్ అమ్మవారి కాళ్ల దగ్గర తన తలను ఉంచుతాడు. 'నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇవ్వమ'ని ప్రార్థిస్తాడు. అమ్మవారు కరుణిస్తుంది. 'నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు. అతని నాయకత్వంలో ప్రయాణించండి' అని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి జగదాంబ మాతనే తన గురువుగా స్వీకరించాడు. ఆయన లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చాడు. 10 కోట్ల లంబాడా ప్రజలు ఎక్కడైనా ఒకే రకంగా నేడు మాట్లాడుకోగలుగుతున్నారంటే అది ఆచన చలవే అని చెప్పక తప్పదు. స్థిర నివాసం లేకున్నా తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజారాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు. 'సాతీ భవానీ పూజా విధానాలు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యింది. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచిమార్గంలో నడిపించడానికి సేవాలాల్ అవతరించారు. ఆయన బోధనల ద్వారా బంజారాజాతి నడుచుకుంది. సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీరిలో 'పెరిఫర్' ఒకటి. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి. అహింస మహా పాపమని, మద్యం , ధూమపానం శాపమని హితవు పలికాడు. ఒకప్పుడు హైదరాబాదులో మశూచి వ్యాధి ప్రబలింది. సంత్ సేవాలాల్ మహారాజ్ ఉన్న బంజారా హిల్స్ ప్రాంతానికి మాత్రం ఆ వ్యాధి సోకలేదు. ఆయన మహిమను గుర్తించిన రాజు.. సేవాలాల్ ఆశీస్సులతో ఆ వ్యాధిని నిర్మూలించాడని చరిత్ర తెలుపుతోంది. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ శ్రీ సేవాలాల్. మనిషి మనీషిగా ఎలా ఎదగాలో నేర్పినవాడు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలి. మహారాష్ట్రలోని పౌరాగఢ్ లో తుది శ్వాస విడిచారు. ఆయన జయంతి, వర్ధంతులను ఏటా అక్కడ ఘనంగా నిర్వహిస్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోంది. లంబాడీలు, బంజారాలు, సుగాలీలు, గ్వార్ భాయ్ అని పిలవబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా గోర్ బంజారాలుగా పేరుపొందారు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నారని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారు. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా తెలుస్తుంది.

# పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- 16 నుంచి 20 వరకు జాతర..ట్రాఫిక్ ఆంక్షలు

**సూర్యాపేట,ఫిబ్రవరి14( వెలుతురు ):**



రాష్ట్రంలో రెండో అతిపెద్దదైన పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం అయ్యింది. ఈనెల 16 నుంచి 20 వరకు పెద్దగట్టు జాతర జరగనుంది. పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.సూర్యాపేట జిల్లా పెద్దగట్టులో లింగమంతులస్వామి జాతర పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ జాతరకు 20 లక్షల మందికిపైగా భక్తులు రానున్నారు. రూ.5 కోట్లతో రహదారుల మరమ్మతులు, గుట్టపై నుంచి వచ్చే మురుగునీరు వెళ్లేందుకు డ్రైనేజీల పనులు చేపట్టారు.. గుట్టపై చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. 21 శాఖల జిల్లా అధికారుల కోసం గుట్ట కింద పందిళ్లతో ప్రత్యేక గదులను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడికి వచ్చే ప్రముఖుల కోసం అతిథి గృహాన్ని సిద్ధం చేశారు. గుట్టపై ఎక్కడపడితే అక్కడ జంతుబలి చేయకుండా ప్రత్యేకంగా షెడ్డును నిర్మించారు. గుట్టపై జంతువుల రక్తాన్ని శుభ్రంచేసే యంత్రాన్ని సిద్ధం చేశారు. ప్రమాదకరంగా ఉన్న చెరువుకట్టకు కర్రలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. తలనీలాలు సమర్పించిన భక్తులు స్నానం చేసేందుకు గుట్ట కింద కోనేరుతోపాటు గుట్టపైన షవర్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న శాశ్వత మరుగుదొడ్లతోపాటు తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. పెద్దగట్టు జాతర సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఈనెల16న జాతర ప్రారంభం కానుండగా 16,17,18 తేదీల్లో హైదరాబాద్ –విజయవాడ 65వ జాతీయ రహదారిపై నుంచి వెళ్లే వాహనాలను నార్కెట్ పల్లి మీదుగా దారి మళ్లించనున్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం పోలీసులు నాలుగు చోట్ల ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్‌కోసం మొత్తం 25 ఎకరాలు సేకరించి చదును చేస్తున్నారు. సూర్యాపేట మీదుగా పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తుల వాహనాలు హైదరాబాద్ –విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ నుంచి రామకోటి తండాకు వెళ్లే మార్గంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. గరిడేపల్లి, పెన్‌పహాడ్ నుంచి దురాజ్‌పల్లి నుంచి వచ్చే భక్తుల వాహనాలను పాత కలెక్టరేట్ కార్యాలయం వెనుక కేటాయించిన స్థలంలో పార్కింగ్ కు ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే వీఐపీ వాహనాలను పెద్దగట్టు తూర్పు మెట్లకు ఎదురుగా ఉన్న స్థలంలో పార్కింగ్‌కు ఏర్పాటు చేశారు.

# రెండేళ్లుగా ఫామ్‌హౌస్ నిత్యం కోడి పందేలు

- కేసును వేగంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు ):**



గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో నిత్యం కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రెండు సంవత్సరాల్లో ఈ పందాల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. తాజాగా నిర్వహించిన కోడిపందాల సమాచారం తెలుసుకొని పోలీసులు దాడి చేశారు. పోలీసుల రాకతో అక్కడి నుంచి పలువురు జూదరులు పారి పోయారు. పారిపోయిన వారిలో పోచంపల్లి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు జ్ఞానదేవ్ రెడ్డి ఉన్నట్లు సమాచారం. జ్ఞానదేవ్ రెడ్డితో పాటు మరి కొంతమంది ప్రముఖులు పారిపోయారు. సుమారు రూ.40 లక్షల నగదును వారు పారిపోతూ ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. జ్ఞానదేవరెడ్డితో పాటు మిగతా వారి కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా, కోడిపందాల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొయినాబాద్ పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. కోడి పందాలు జరిగిన ఫాంహౌస్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా పోలీసులు నోటీసుల్లో తెలిపారు. మొయినాబాద్ తోల్కట్ట గ్రామం సర్వే నెంబర్ 165/లో ఈ ఫార్మ్ హౌస్ ఉందని పోలీసులు గుర్తించారు. నాలుగు రోజుల్లో ఆధారాలతో తమ ముందు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావాలని నోటీసుల్లో పోలీసులు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ కేసులో పోచంపల్లిని నిందితుడిగా మొయినాబాద్ పోలీసులు నమోదు చేశారు. సెక్షన్ 3 అండ్ 4 గేమింగ్ యాక్ట్ కింద్ కేసు నమోదైంది. సెక్షన్ 11 యానిమల్ యాక్ట్ కింద మరో కేసును పోలీసులు నమోదు చేశారు. ఫార్మ్ హౌస్‌లో బెట్టింగ్స్ చేస్తూ పందాలు ఆడిస్తున్నట్లు మొయినాబాద్ పోలీసులు గుర్తించారు. శ్రీనివాస్ రెడ్డి ఫార్మ్‌హౌస్‌ను సబ్ లీజుకు భూపతి రాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ తీసుకున్నారు. ఫార్మ్‌హౌస్‌లో భారీ సెటప్‌తో కోడి పందాలను గబ్బర్ నిర్వహించాడు. అయితే కోడిపందాలకు సంబంధించి మరి కొంతమందిని విచారించే అవకాశాలు ఉన్నాయి.

# మస్తాన్ సాయి విచారణలో విస్తుపోయే నిజాలు

- నేటితో ముగియనున్న మస్తాన్ సాయి కస్టడీ
- డ్రగ్స్ సరఫరాపై పోలీసుల విస్తృత ఆరా

**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు ):**



జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు రెండో రోజు శుక్రవారం విచారించారు. నగ్న వీడియోల కేసులో మస్తాన్ సాయిపై లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు మస్తాన్ సాయిపై సైబర్ నేరం, లైంగిక దాడి, బ్లాక్ మెయిలింగ్ కేసులు పెట్టారు. నగ్న వీడియోలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను లావణ్య నార్సింగి పోలీసులకు ఇచ్చింది. ఆ హార్డ్ డిస్క్‌లో 300లకు పైగా నగ్న వీడియోలు ఉన్నాయనీ లావణ్య పిర్యాదు చేసింది. ఈ క్రమంలో హార్డ్ డిస్క్, నగ్న వీడియోలపై మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు విచారించనున్నారు. మరో వైపు మస్తాన్ సాయి ఇంట్లో డ్రగ్స్ పార్టీలు జరిగిన నేపథ్యంలో ఆ డ్రగ్స్ ఎక్కడ నుండి వచ్చాయి.. ఎవరు సప్లై చేశారు.. తదితర అంశాలపై పోలీసులు ఫోకస్ పెట్టి దర్యాప్తు చేస్తున్నారు. కాగా శనివారంతో మస్తాన్ సాయి పోలీస్ కస్టడీ ముగియనుంది. కాగా మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు గురువారం కస్టడీకి తీసుకున్నారు. సైబర్ క్రైం, లైంగిక దాడి, బ్లాక్‌మెయిలింగ్ వంటి కేసులో మస్తాన్ సాయిని పోలీసులు ఈనెల 3న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు మస్తాన్ సాయికి చెందిన హార్డ్ డిస్క్‌ను ఓపెన్ చేసి, అందులో వివరాలు సేకరించనున్నారు. హార్డ్ డిస్క్‌లో ఏముంది. లావణ్య చెప్పినట్లు అశ్లీల రికార్డింగులు ఉన్నాయా.. మొత్తం ఎన్ని వీడియోలు ఉన్నాయి.. అన్న విషయంపై పోలీసులు ఆరా తీయనున్నారు. అయితే మస్తాన్ సాయి పోలీసులతో సానుకూలంగానే ఉన్నట్లు, అన్ని వివరాలను వెల్లడించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. విచారణ అనం తరం నివేదికను కోర్టుకు సమర్పిస్తామని నార్సింగ్ పోలీసులు తెలిపారు. పోలీసులు మస్తాన్ సాయిని కస్టడీలోకి తీసుకున్న తర్వాత లావణ్య కోకాపేట్‌లోని తన నివాసంలో కొంత మంది మీడియా ప్రతినిధులతో మీడియా సమావేశం నిర్వహించారు. పోలీసుల విచారణలో చాలా విషయాలు వెలుగు చూస్తాయన్నారు. ఆ తర్వాత ఆయా విషయాలపై తాను కోర్టుకు వెళ్లి తేల్చుకుంటానని చెప్పారు. రాజ్ తరుణ్ కుటుంబానికి ఆమె ఈ సందర్భంగా క్షమాపణ తెలిపారు. తాను ఇంకోసారి. మీడియా ముందుకు రానని. ఏ విషయమైనా కోర్టులో తేల్చుకుంటానని చెప్పారు. సెప్టెంబర్‌లో డీఐతో ఓ కేసు విషయం మాట్లాడాలని.. అయితే, ఈ డీఐ అంశంలో తన అనుమతిలేకుండా చాలామంది వీడియోలు, వాయిస్ రికార్డులు ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com